

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 27, జూన్ 2025 16 పేజీలు


# లోకల్‌పై పట్టుకు ఆరాటం..!



అందరి దృష్టి లోకల్ ఎన్నికల పైనే

2వ పేజీలో...

కాంగ్రెసుకు పథకాలు, భూ భారతి పైనే ఆశలు..

ప్రతిపక్షాలకు అవే ఆయుధాలు కానున్నాయి.

కుల గణనతో బీసీల్లో ఆశ...

హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి 90 రోజుల్లో లోకల్ బాడీ ఎన్నిక పక్రియ పూర్తి హైకోర్టు ఆదేశించడం తో అన్ని రాజకీయ పార్టీలు లోకల్ బాడీ ఎన్నికలకు సంసిద్ధం అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 30 రోజుల్లో కులగనన పక్రియతో రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వనున్నారు. పిదప రాష్ట్ర ఎన్నికల సంఘం మరో రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఇటీవల రాష్ట్ర హైకోర్టు నివేదిక సమర్పించడం జరిగింది. దీంతో రాష్ట్ర ప్రధాన పార్టీలు అభ్యర్థుల వెటలో పడ్డారు. లోకల్ పోరు లో రాజకీయ పట్టుకు ఆరాట పడుతున్నారు.



# మాదక ద్రవ్యాలు వద్దు... జీవితం ముద్దు...

డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మిద్దాం : మంత్రి సీతక్క

మత్తు పదార్థాలు వాడకం ప్రమాదకరం : కలెక్టర్ దివాకర టి.ఎస్

తల్లిదండ్రులు పిల్లలతో మార్పులను గమనించాలి : ఎస్పీ శబరిష్

2 లో..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం భారీ ర్యాలీ ఏర్పాటు చేసి,మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకి రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నేటి సమాజాన్ని డ్రగ్స్ భూతంలా పట్టి పీడిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## భద్రకాళి ఆలయంలో శాకంబరీ ఉత్సవాలు ప్రారంభం



9వ పేజీలో...

కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ఎంతో వైభవంగా ప్రారంభించారు.







## మాదకద్రవ్యాలు వద్దు... జీవితం ముద్దు...

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం భారీ ర్యాలీ ఏర్పాటు చేసి,మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకి రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నేటి సమాజాన్ని డ్రగ్స్ భూతంలా పట్టి పీడిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో కొందరు అక్రమార్కులు వ్యాపారాత్మక ధోరణిలో పసి పిల్లలకు చాకోలెట్స్ రూపంలో డ్రగ్స్ ను అలవాటు చేయించి ఆ మత్తులోకి లాగేస్తుండటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. దీన్ని సవాల్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహ్నిచడం జరుగుతుందన్నారు.యువత డ్రగ్స్ కి అలవాటు కావడం వలన వారి నిండు భవిష్యత్తు చీకటిలోకి నెట్టివేయబడుతుందన్నారు.రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధుల పై కూడా అత్యంత క్రూరంగా జరుగుతున్న లైంగిక దాడుల్లో పట్టుబడుతున్న నిందితులలో డ్రగ్స్ తీసుకున్న వారే అధికంగా ఉంటున్నారని అన్నారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే చాలా కష్టమైన విషయం కాబట్టి, మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం తెలంగాణ ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని, దీనిని విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.యువతి యువకులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలు వాడకం చేయడంలో దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వాడకం వలన జరిగే అనారోగ్య సమస్యలపై యువత అవగాహన సదస్సు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో యాంటీ డ్రగ్స్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తుందని, దీని వినియోగం వలన జరిగే నష్టాలపై సంబంధిత శాఖల అధికారులు పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలలో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని మంత్రి అన్నారు. మాదకద్రవ్యాలు వద్దు...జీవితం ముద్దు...దివాకర టి.ఎస్,జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వద్దు..జీవితం ముద్దు అనే ఆలోచనతో యువత ముందుకు సాగాలి.ప్రతి ఒక్కరూ తమ కుటుంబ పరిస్థితులను అవగాహన చేసుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.మంచి జీవితాన్ని కొనసాగించడానికి చెడు వ్యసనాలకు బానిస కావద్దు.యువతే దేశ భవిష్యత్తు అని, మీ తల్లి తండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని, ఉన్నత చదువులు చదివి ఉన్నతబుద్యోగాలు సాధించి కుటుంబానికి, ఈ దేశానికి గొప్ప ఆస్తిగా ఎదగాలి.చదువుతున్న యువతలో వారు స్వతహాగా మంచి ఆలోచనతో ఉన్నా కూడా చుట్టూ ఉన్న సహచరుల ప్రభావం వల్ల కూడా చాలా మంది సిగరెట్, గంజాయి వంటిడ్రగ్స్ కి అలవాటు అయ్యే ప్రమాదం ఉంది.ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వాటి నుండి దూరం కావడం చాలా కష్టం.సమాజం కూడా ఇలాంటి వారిని చిన్న చూపు చూస్తుంది.ఇలా డ్రగ్స్ కి బానిస అయిన వారిని బయటకు తీసుకు రావడానికి కేవలం కౌన్సిలింగ్ అనే ఒక మార్గం మాత్రమే ఉంది. ఎవరినైనా అలాంటి పరిస్థితుల్లో గుర్తిస్తే తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో, నషా ముక్త్ భారత్ అభియాన్ విభాగాలను సంప్రదించాలి.ఒక అందమైన జీవితం మీ కోసం ఎదురుచూస్తుంది. దానిని సాధించడం కోసం ప్రయత్నించాలని సూచించారు.తల్లిదండ్రులు పిల్లలతో మార్పులను గమనించాలి. డాక్టర్ శబరిష్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్ పి శబరీష్ మాట్లాడుతూ అందరం కలిసి డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని సందేశం ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. డ్రగ్స్ అంటే గంజాయి మాత్రమే కాదని సిగరెట్, గుట్కా, జర్దా అది ఏ రూపంలో ఉన్నా డ్రగ్స్ గానే భావించాలి. కంట్రోల్ గా డ్రగ్స్ తీసుకుంటున్నాం అనుకునే వాళ్ళు కూడా వాటికి అలవాటైతే వారే డ్రగ్స్ కంట్రోల్ లోకి వెళ్తారు. ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వాటిని కొనడానికి దొంగతనాలకు అలవాటు అయ్యే పరిస్థితి వస్తుంది.చదువుల్లో టాపర్ గా ఉండి ఎంతో గొప్ప స్థానానికి వెళ్తారని అనుకున్న వాళ్ళు కూడా ఊహించని స్థాయికి దిగజారి పోవడం జరుగుతుంది.టీచర్లు,తల్లి తండ్రులు తమ పిల్లల చదువులపై దృష్టి పెట్టాలని,వారి క్రమశిక్షణ, ప్రవర్తనలో ఏవిధమైన మార్పులు గమనించినా తగిన చర్యలు తీసుకోవాలి.డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ శాఖ చేస్తున్న యజ్ఞంలో భాగస్వామ్యం కావాలని ప్రజలను కోరారు.విజేతలకు బహుమతులు..అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందించారు.ఆశ్రమ పాఠశాల విద్యార్థులు డ్రగ్స్ వాడటం వాళ్ళ కలిగే నష్టాలపై ప్రదర్శించిన నాటిక కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఆలోచింపచేసింది. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన మంత్రి సీతక్క.అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్, ఎస్ పి ల తో కలిసి జెండా ఊపి ఈ డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీని ప్రారంభించగా జిల్లాలోని వివిధ ప్రాంతలనుండి విచ్చేసిన దాదాపు 1500 మంది యువత,విద్యార్థినీ,విద్యార్థులు తంగేడు మైదానం నుండి డిఎల్ఆర్ ఫంకన్ హాల్ వరకు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్,అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి,అదనపు ఎస్పి సదానందం, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్,సంబంధిత అధికారులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లోకల్‌పై పట్టుకు ఆరాటం...

### అందరి దృష్టి లోకల్ ఎన్నికల పైనే....

### కాంగ్రెసుకు పథకాలు, భూ భారతి పైనే ఆశలు..

### ప్రతిపక్షాలకు అవే ఆయుధాలు కానున్నాయి.

### కుల గణనతో బీసీల్లో ఆశ...

హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి 90 రోజుల్లో లోకల్ బాడీ ఎన్నిక పక్రియ పూర్తి హైకోర్టు ఆదేశించడం తో అన్ని రాజకీయ పార్టీలు లోకల్ బాడీ ఎన్నికలకు సంసిద్ధం అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 30 రోజుల్లో కులగనన పక్రియతో రిజర్వేషన్‌ల ప్రకారం ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వనున్నారు. పిదప రాష్ట్ర ఎన్నికల సంఘం మరో రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఇటీవల రాష్ట్ర హైకోర్టు నివేదిక సమర్పించడం జరిగింది. దీంతో రాష్ట్ర ప్రధాన పార్టీలు అభ్యర్థుల వెటలో పడ్డారు. లోకల్ పోరు లో రాజకీయ పట్టుకు ఆరాట పడుతున్నారు.

### కాంగ్రెస్ కు కలిసి వచ్చేనా..

కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల పేరిట గద్దె నెక్కి ప్రభుత్వాన్ని చేపట్టారు. అదే వరుసలో లోకల్ బాడీ ఎన్నుకల్లో గెలవాలనే ప్రయత్నాలు చేస్తున్నారు.రైతు రుణ మాఫీ, రైతు బంధు, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు, ఇటీవలి ఉద్యోగ నియామ్మకాలు తడితార పథకాలతో ఎన్నికల్లో ప్రచారం చేయనున్నారు.అదే తరహాలో బీసీ ఓటు బ్యాంకు సైతం ఇటీవల చేసిన కుల గణన ను వాడుకోవాలని చూస్తున్నారు. రాబోయే రోజుల్లో మళ్ళీ ప్రభుత్వం చెపుతాలంటే లోకల్ బాడీ ఎన్నికలే ప్రదానం కాబట్టి ప్రతి ప్రధాన రాజకీయ పార్టీలు వీలైనంత సీట్లు జెలవాలని ప్రయత్యనాలు చేస్తున్నారు. ఇప్పటికే లోకల్ బాడీ ఎన్నికలు లేటు అయినా పిదాప రాష్ట్ర హైకోర్ట్ మొట్టి కాయ వేసిన పిదప ఎన్నికల ప్రకటన ప్రస్తావన ప్రారంభం అయింది. ..ప్రతిపక్షాల బాట.....రాష్ట్రం లో ప్రధాన ప్రతి పక్ష రాజకీయ పార్టీలు భి ఆర్ ఎస్, భి జె పి లు కాగా ఎన్నికల నిజరానా మోగిన చలనం కనపడడం లేదు. పోటీలో నిలపడడానికి అభ్యర్థుల వెటలో ఈ రెండు పార్టీలు నిమగ్నం అయ్యాయి.భి జె పి మొదటి నుండి గ్రామ ఓటు బ్యాంకు తక్కువే. మోడీ ప్రభావం ఏంతా వున్నా గ్రామాలలో బీ జె పి అంతంతా మాత్రమే.ఇక ఇటీవల ప్రభుత్వం చెజారి పోయిన భి ఆర్ ఎస్ కాంగ్రెస్ కు పోటీ ఇచ్చిన కుటుంబ కలహాలతో భి ఆర్ ఎస్ కార్య కర్త అయోమయం లో ఉన్నాడు.అసెంబ్లీ ఎన్నికల ముందు వున్నా ఓటరు ఇప్పుడు కొంత ఆలోచనలో పడ్డాడు.రాష్ట్ర ర థ సారతి అస్సలు ఎవరు అనే సంధిగ్ధం. కె సి ఆర్ ఫామ్ హౌస్ వదిలి ప్రజల్లోకి వస్తాడ అనే అనుమానం. కె టి ఆర్, హరీష్ రావు ల మధ్య ఎటు తేల్చుకోలేక ఓటరు నలుగుతున్నాడు. ఎవరితో వున్నా గ్రూప్ లు పెట్టి విబేదించటం జరిగిన సంగతి విధితమే.ఇప్పుడు కొత్తగా కూతురు కవిత విషయం.ఆమె ఏమి స్టాండ్ తీసుకుంతుందో తెలియని అయోమయం. నలుగురు నాల్గు రకాల దారులు.దీంతో భి ఆర్ ఎస్ క్యాడర్ అయోమయం గందరగోళం.మిగిలిన వామ పక్షాలు పొత్తులో భాగంగా ఎక్కడ వుంటారో తెలియదు.మొత్తానికి మాత్రం లోకల్ బాడీ ఎన్నికలు రాష్ట్ర ప్రజల్లో, జిల్లా కేంద్రాల్లో ఉతకాంతంగా ఎదురు చూస్తున్నారు.

# ఆదివాసీల.. భూములు వారికే దక్కాలి..

### జివో 49ని రద్దు చేయాలి..

### భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

### తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఆదివాసీ ప్రజలు వేల సంవత్సరాలుగా వారి హక్కుల కోసం జల్, జంగల్, జమీన్ ఉద్యమానికి నాయకత్వం వహించి, అమరులైన ఆదివాసీ బిడ్డల స్ఫూర్తిగా కొమురం భీం పేరుతో ఏర్పాటు అయిన జిల్లాలోని 339 గ్రామాల ప్రజలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం తెచ్చిన జివో 49ని తక్షణమే రద్దు చేయాలని, ఆదివాసీ పోడుభూముల సాగుకు రైతు భరోసా సహాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ గురువారం పత్రికలకు విడుదల చేసిన ఒక సుదీర్ఘ లేఖలో డిమాండ్ చేసారు. ఆ జివో ఉద్దేశం జంతువుల కోసం కాదు.. అనేది వాస్తవం. ఇది మానవ పులులైన మావోయిస్టుల కోసం మోడి, అమిత్‌షాలు వారి మానసపుత్రులైన ఆదానీ, అంబానీల కార్పోరేట్ సంస్థల కోసం అన్న విషయం జనం గ్రహించాలని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఆదివాసీ ప్రజల వారి సంస్కృతి సాంప్రదాయాలను, వారి జీవన విధానాలను అటవి సంపదన కొల్లగొట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నాయని, తెలంగాణలో ఉన్న 33జిల్లాల పరిదిలో 3జిల్లాలు పూర్తిగా కనమరుగు కానున్నాయని, వాటిలో కొమురం భీం జిల్లా, ములుగు జిల్లా, భద్రాద్రి జిల్లాలు ఇక రానున్న కాలంలో తెలంగాణ చిత్రపటంలో ఇక కనపడవని, తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాలలో, సుమారు 10నియోజకవర్గాలు రానున్న రోజుల్లో వాటి ఊసే ఉండదని, మావోయిస్టు నేత లేఖలో ఉదహరించారు. భారతదేశం లోని మైదాన ప్రాంతాలు చెరువులు, నదులు, కొండలు, గుట్టలు మొదలగు వాటిని సర్వనాశనం చేసిన దోపిడిదారులు ఇక భారతరాజ్యాంగంలోని ఐదోవ, ఆరోవ షెడ్యూల్ ప్రాంతాలను, సంపదను దొంగలించడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని, ఇందుకోసం జంతుసంరక్షణ, పర్యావరణం పరిరక్షణ పేర్లతో దేశ మూలవాసులైన ఆదివాసులను అడవి నుండి పూర్తిగా బయటకు వెళ్లగొట్టడానికి పెద్ద ఎత్తున పోలీస్ బలగాలతో చిత్రహింసలకు గురిచేస్తూ చంపుతున్నారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. టైగర్ ఫారెస్ట్ కారిడర్ పేరుతో ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని సిర్పూర్ యు, వాంకిడి, జైనుర్, కెరమేరి, ఆసిఫాబాద్, రెబ్బన, కాగజ్‌నగర్, నార్నూర్, సిర్పూర్ టి, చింతల మానసపల్లి, గాజుగూడ, బెజ్జూర్, లింగాపూర్, పెంచికల్‌పేట మొదలగు మండలాలలోని ప్రజలను ఖాళీ చేయాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నదని, ఆ ప్రయత్నాలను విరమించుకోవాలని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. ఇప్పటికే అనాలోచిత విధానాల వల్ల ఐకరాజ్యసమితి నిపుణులు, మానవహక్కుల సంఘాలు, భారత ప్రభుత్వానికి ఇలాంటి ప్రయత్నాలు మానుకోవాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని జగన్ తన లేఖలో గుర్తు చేసారు. ఇప్పటికే ప్రభుత్వం కిల్వాల్ టైగర్ జోన్ పేరుతో ఆదివాసీలను అడవికి దూరం చేసారని, వారి బ్రతుకులను రోడ్డు పాలు చేసారని, వారు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు కల్పిస్తామని హామీలు ఇప్పటికి మొదలుకాలేదని, తక్షణమే ప్రభుత్వం వారికి భూ పట్టాలు అందించాలని, వారు దున్నుకుంటున్న భూములకు రైతు భరోసా ఇవ్వాలని జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. పోడుభూమిలో వ్యవసాయం చేసుకుం టున్న ఆదివాసీ ప్రజలను ప్రభుత్వం బెదిరింపులకు గురిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు, ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రజలను ఆరెస్టులు చేస్తూ, కేసులు పెడుతూ, బెదిరింపులకు గురిచేస్తున్నారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు.

### ఆదివాసీలను మంత్రి సీతక్క పట్టించుకోవడం లేదు..

ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్ సీతక్క అలియాస్ దనసరి అనసూర్య తన సొంత నియోజకవర్గంలో ఆదివాసీలు అనేక అగచాట్లకు గురవుతుంటే పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, అవమానకరమని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న సీతక్క ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదు. అంటూ మావోయిస్టు నేత జగన్ తన లేఖలో సూటిగా ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలోని ఐదోవ షెడ్యూల్‌లో 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చినటువంటి పెసా చట్టం గురించి 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్ఆర్ఏ 1/70 చట్టం గురించి మంత్రి సీతక్క మర్చిపోయిందా..? అంటూ మావోయిస్టులు లేఖలో ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఆదివాసీల గురించి, భారత రాజ్యాంగం గురించి, పదే పదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా..? అంటూ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. ప్రజలారా.. ప్రజాస్వామిక వాదులారా, మేధావుల్లారా.. ఆదివాసీ ప్రజలపై జరుగుతున్న కుట్రలను ఆడ్డుకుని వేల సంవత్సరాలుగా వారు సాగు చేసుకుని జీవిస్తున్న పోడు భూములు వారికే దక్కే విధంగా ఆదివాసీ హక్కుల అమలు కోసం అందరు అండగా నిలవాలని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ తన సుదీర్ఘ లేఖలో వివరించారు.

# 6 నెలల జైలు శిక్ష

**జగిత్యాల పట్టణ అర్బన్ ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ ప్రాంతానికి చెందిన బాధితురాలు బొమ్మ గంగరాజు తేదీ 30102018 మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బందువు ల ఇంట్లో జరిగిన ఒక కార్యక్రమానికి వెళ్ళి సుమారు మధ్యాహ్నం 4 గంటల సమయంలో తిరిగి వచ్చినప్పుడు తమ ఇంటి తాళాలు పగలగొట్టబడ్డాయని గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి విలువైన ఆభరణాలు, వస్తువులు మరియు మొబైల్ ఫోన్ దొంగిలించరని గమనించి జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు దొంగతనం చేసిన వ్యక్తి ఎండి.అక్తర్ 39 సంవత్సరాలు, టిఆర్ నగర్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచడం జరిగింది. కోర్టులో నిందితుడు నేరం అంగీకరించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష,200 రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి శ్రీమతి శ్రీనిజ కొహిర్కర్ ।అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జగిత్యాల తీర్పునిచ్చారు. ఇట్టి కేసులో కోర్టు హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రావు, అసిస్టంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ గారిని ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, జూన్ 26, (ప్రభాతవార్త)

మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని స్థానికులు పరామర్శించారు. గ్రామంలోని పునీత రాయప్ప దేవాలయం గుడిపెద్ద బెల్లంకొండ థమసయ్య సతీమణి చిన్నమ్మ గురువారం మృతిచెందారు. ఈ మేరకు స్థానిక గుడి సభ్యులు గ్రామపెద్దలు, విచారం వ్యక్తం చేశారు. మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కొండవీటి ప్రదీప్‌కుమార్, ఏటుకూరి బాలజోజి, పూదోట అర్లయ్య, రెడ్డిమాస్ ప్రాన్సిస్, పుట్టి దేవదానమ్మ, పుట్టి గోపిచంద్, దాసరి రత్నమేరి, రెడ్డిమాస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని వదిలేసిన కుమారులకు కౌన్సిలింగ్

చెన్నారావుపేట, జూన్ 26, (ప్రభాతవార్త)



తల్లిపోషన మరిచిన కుమారులకు అధికారులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు కౌన్సిలింగ్ చేపట్టారు. మండలంలోని కోనాపురం గ్రామంలో కనిపెంచిన కుమారులు పట్టించుకోకపోవడంతో వృద్ధురాలు స్థానిక గ్రామపంచాయతీలో నివాసం ఉంటున్న విషయం తెలిసిందే. ఇట్టి విషయాన్ని వార్త దినపత్రిక ద్వారా తెలుసుకున్న అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. రెవిన్యూ, పోలీస్ అలాగే సఖి కేంద్రం నిర్వాహకులు గ్రామానికి చేరుకున్నారు. వృద్ధురాలు లక్ష్మితో పాటు అతని కుమారులను తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ చేపట్టారు. కనిపెంచిన తల్లిని పోషించకపోవడం అన్యాయమన్నారు. ఆస్తి పాస్తులు ఇచ్చిన తల్లిదండ్రులను అనాధలను చేయవద్దన్నారు. తక్షణమే వృద్ధురాలికి 15 రోజుల వ్యవధిలో ఇంటి నిర్మాణం చేపట్టి సంరక్షణ చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. ఇందుకు స్పందించిన కుమారులు అంగీకరించి మరోసారి ఇలా జరుగకుండా చూస్తామని అధికారుల సమక్షంలో ఒప్పుకున్నారు. అనంతరం వృద్ధురాలు తల్లిదండ్రిని వారితో పంపించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబీద్‌అలీ, ఎస్ఐ రాజేష్‌రెడ్డి, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ వల్లె శ్రీలత, లీగల్ కౌన్సిలర్ శోభారాణి, ఆర్ఐ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు శిఖంభూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

**-అఖిలపక్షం డిమాండ్**

**-అఖిలపక్షం ఆధ్వర్యంలో నెహ్రూసెంటర్‌లో రాస్తారోకో**

గార్ల, జూన్26 (ప్రభాతవార్త):



గార్ల పెద్దచెరువులో ఆక్రమణకు గురిఅవుతున్న శిఖం భూములకు హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణకు గురి కాకుండా రక్షణ కల్పించాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చెరువు శిఖం భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తు అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం స్థానిక నెహ్రూసెంటర్‌లో రాస్తారోకో నిర్వాహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు చెరువు శిఖంభూములను ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని అనేక దఫాలుగా సంబందిత అధికారులకు వినతి చేసినా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తు హద్దులు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలన్నారు. 766సర్వేనంబర్‌లో కబ్జాకు గురిఅవుతున్న చెరువు శిఖంభూములకు హద్దులు ఏర్పాటు చేసి, చెరువులో అక్రమంగా తీసిన బావుల్లో విద్యుత్ మోటార్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అక్రమంగా తీసిన బావులలో మోటార్లు ఏర్పాటు చేసి నీటిని ఇష్టారాజ్యంగా పంటలకు వాడుకుండటంతో పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరందక ఆయకట్టు రైతుల ఆందోళనలకు గురిఅవుతున్నారని వారు ఆవేధ వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి శిఖంభూములు ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటుచేసి శాశ్వతపరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, న్యూడెమక్రసి, టిడిపి నాయకులు పోతుల నరసింహరావు, అంబటి వీరస్వామి, ఎస్.నాగరాజు, మల్లయ్య, సర్వాన్, గుగులోత్ సక్రు, మాళోత్ మాన్య, సిహెచ్ గణేష్, కత్తి సత్యం, తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్ర కార్యదర్శి జంపాల విశ్వ, కార్యకర్తలు, తదితరులున్నారు.

## మత్తు పదార్థాల వాడకం వల్ల జీవితం చిన్నాభిన్నం అవుతుంది

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కె .పట్టాభి రామారావు**

ప్రభాతవార్త సుబేదారి:




గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హనుమకొండ ఆధ్వర్యంలో సెనెట్ హాల్, కాకతీయ యూనివర్సిటీ లో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డ్రా. రీ. పట్టాభి రామారావు మాట్లాడుతూ నేటి సమాజంలోని యువత మత్తుపదార్ధాలను సేవించడం వలన వారి జీవితాలు మరియు వాళ్ళ కన్నవారి కలలు కల్లలు అవుతున్నాయని మరియు "మత్తు పదార్థాలు సేవించడం హానికరం మరియు నేరము, దీని వలన జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని" చెప్పారు. మత్తు సేవించడం సరదాగా మొదలు అయ్యి, వ్యసనంగా మారుతుందని అన్నారు. మీ చుట్టుపక్కల ఎవరైనా దీనిని సేవించడం మొదలు పెడితే తెలపాలని, దానివల్ల ఆదిలోనే తుంచవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా న్యాయమూర్తులు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ రాంచంద్రం, వివిధ కోఆర్డినేటర్, కే. అనిత రెడ్డి నిది మెంబెర్,మరియు పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ హాస్టల్ డైరెక్టర్ వెంటనే రాజీనామా చేయాలి

జూన్ 26, (ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ లో విద్యార్థుల సమస్యలు పట్టించుకోని హాస్టల్ డైరెక్టర్ వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్. గత సంవత్సరం పాటు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు చెప్పిన పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడ పోతున్నా హాస్టల్ డైరెక్టర్ గ వర్షాకాలం సందర్భంగా విద్యార్థుల హాస్టల్ పరిసరాల్లో చెట్లు ఉండడంతో ,దోమలు ,ఈగలు ఆలుతున్న పట్టించుకోని హాస్టల్ డైరెక్టర్ అదేవిధంగా నిన్న గాక మొన్న పోతన హాస్టల్లో మహిళ విద్యార్థులకు ఎలుకలు కరిసిన వైనాన్ని కూడా ఇంతవరకు బయటికి తీయకపోవడానికి ప్రధాన కారణం హాస్టల్ డైరెక్టర్ గారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. హాస్టల్ డైరెక్టర్ పదవి బాధ్యతలు స్వీకరించిన అప్పటినుండి ఇప్పటివరకు ఏ ఒక్క హాస్టల్ కూడా తనిఖీ చేయకుండా విద్యార్థులతో ముఖాముఖి కాకుండా తను ఒంటెద్దు పోకడను ఒక విద్యార్థిగా ఒక విద్యార్థి సంఘా నాయకునిగా నేను ప్రశ్నిస్తా ఉన్న ఈ కాకతీయ యూనివర్సిటీలో ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ విద్యార్థులే చదువుకుంటారు మరి చదువుకోవడానికి వస్తే ఈ ఎలుకలు ,ఈ దోమలు ,ఈగలు, భోజనం సరిగా ఉండకపోవడం మరియు అదే విధంగా విద్యార్థులకు పడుకోనికి సరైన సౌకర్యం లేకపోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. కొంతమంది వర్కర్లే హాస్టల్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న వైనాన్ని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రతాప్ రెడ్డి గారికి చెప్పిన ఇంతవరకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. హాస్టల్ డైరెక్టర్ మీద విచారణ కమిటీ వేసి తక్షణమే పదవి నుంచి తొలగించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ కాకతీయ యూనివర్సిటీ నాయకులు ప్రణయ్, రవి,తేజ, పవన్, రాహుల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## దర్తి అబజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్‌పై అవగాహన

పర్వతగిరి, జూన్ 26, (ప్రభాతవార్త



మండలంలోని గుగులోతుతండా, రావూరులో డీఏజేజీయుఏ దర్తి అబజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్‌పై అవగాహన, ప్రయోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డీటీడబ్ల్యూవో, డీసీఎస్‌వో, ఎంపిడివో, తహసీల్దార్, మండల పంచాయతీ అధికారి, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, పీహెచ్‌సి మెడికల్ ఆఫీసర్, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఏపీవో, ఏపీఎం, బ్యాంకు మేనేజర్, గ్రామ స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభకు బయలుదేరిన నాయకులు

చెన్నారావుపేట, జూన్ 26, (ప్రభాతవార్త



హైదరాబాద్‌లో జరిగిన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభకు వరంగల్ జిల్లా సేవాలాల్ సేన నాయకులు గురువారం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న బంజారాలకు అన్యాయం జరుగుతూనే ఉంది. అది రాజకీయంగా కావచ్చు ఆర్థికంగా కావచ్చు ఉన్నత రంగాల నిర్మాణంలో అన్యాయం జరుగుతుందని, ఇక నుంచి అయినా మాకు కేటాయించిన రిజర్వేషన్లు, ఉద్యోగాలు మాకు కల్పించే వరకు ఈ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు సంతోష్‌నాయక్, జిల్లా నాయకులు మూడు రమేష్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు గుగులోతు రాజేందర్, భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట, జూన్ 26, (ప్రభాతవార్త

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో మిత్రుని కుటుంబానికి పలువురు చేయూతనందించారు. గ్రామానికి చెందిన పానుగంటి కుమారస్వామి ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు అతనితో పాటు పదో తరగతి చదివిన 2001-02 బాచ్ విద్యార్థులు మిత్రుని మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తమవంతు సహాయంగా రూ.2వేలతో పాటు ఒక క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బెల్లి రాజు, కొంకల బాబు, ఎండి.రఫీ, కోతుల రవీందర్, ముస్కు రామకృష్ణ, కేతిడి రాజేందర్‌రెడ్డి, కస్తూరి అనిల్, బాషబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

### మహాదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె.శ్రీపాల్ హెచ్చరిక


*మల్హర్ రావు, జూన్ 26, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు క్లస్టర్ రైతు వేదికలో గురువారంఎరువులు,పురుగు మందులు, విత్తన డీలర్లతో మహాదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న ప్రస్తుత తరుణంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు మరియు పురుగుమందులను ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. అదేవిధంగా రైతులకు విక్రయించిన ప్రతి వస్తువుకు రసీదు ఇవ్వాలని,ఎరువులను ఆధార్ ఆధారిత వేలిముద్రతో పనిచేసే ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే విక్రయించాలని సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న యూరియా మరియు ఇతర సరుకులకు ఇతర పురుగు మందులను అంటగట్టరాదని నిబంధనలు అతిక్రమించిన డీలర్లపై శాఖా పరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీజ, వ్యవసాయ విస్తరణాధికారులు పృథ్వి, శిరీష, అనూష మరియు డీలర్స్ పాల్గొన్నారు.

## తాడిచెర్లలో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు

*మల్హర్ రావు, జూన్ 26, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణలో సిఎస్ఆర్ నిధులనుండి పిల్లలకు క్రీడా పరికరాలతో కూడిన చిల్డ్రన్ పార్క్ ను ఏర్పాటు చేస్తున్నారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు చొరవతో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో చిల్డ్రన్ పార్క్ నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. చిల్డ్రన్ పార్కు ఏర్పాటుతో పిల్లలకు శారీరక,మానసిక ఆరోగ్యం లభిస్తుందని పిల్లల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

*జనగామ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :*

జనగామలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో 200మంది విద్యార్థులకు గురువారం దుప్పట్లు, ట్రంక్ బాక్స్, నోట్‌బుక్స్, టవల్స్, పుస్తకాలు తదితర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజన, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు అన్నీ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు, విద్యార్థులు గమనించి వారి పిల్లలను ఆశ్రమపాఠశాలలో జాయిన్ చేయాలని కోరారు. పాఠశాలలో మంచిచదువుతో పాటు, మంచి రుచికరమైన భోజనం అందించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిచంద్, ఉపాధ్యాయులు రతన్‌సింగ్, జయరాం, ఉపేందర్, రాములు, వీరన్న, పరమేశ్వర్, శత్రు, సారయ్య, స్వరూప, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంస్థాగత నిర్మాణ సన్నాహక సమీక్ష సమావేశం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య

*మల్హర్ రావు, జూన్ 26, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో నేడు (శుక్రవారం ) తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుదిల్ల శీను బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర వాణిజ్య ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, భూపాలపల్లి జిల్లా అబ్జర్వర్ లింగాజి పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, గ్రామ కాంగ్రెస్ శాఖల అధ్యక్షులు, ఎస్సి సెల్ ఎస్టీ సెల్ మైనార్టీ సెల్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని బడతల రాజయ్య కోరారు.

## జర్నలిస్ట్ పై దాడికి నిరసనగా ధర్నా రాస్తారోకో

*మహాముత్తారం, జూన్ 26, ప్రభావతవార్త*



ములుగు జిల్లా తాడువాయ్ మండల జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా గురువారం మహాముత్తారం మండలంలోని యామన్ పల్లిలో మహా ముత్తారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల మద్దతుతో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, టీజీ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, టీజీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ లు మాట్లాడుతూ..ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగడం సరైనది కాదని, ఏదైనా సమస్య ఉంటే పరిష్కారానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని, దాడులు సరైన విధానం కాదని అన్నారు. దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, లేనిపక్షంలో జర్నలిస్టుల పక్షాన ఉద్యమించవలసి ఉంటుందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మహాముత్తారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తాటిబాపు, జర్నలిస్టులు రంగు శ్రీనివాస్, రామచందర్, జాడి రాజు, బోదరాజు, గణేష్, షఫీ, సురేష్ సుశాంత్, దుర్గంసాగర్ పాల్గొన్నారు.

## నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల అయ్యప్ప పంక్షన్ హాల్లో నేడు ఉదయం 11గంటలకు ఖసంస్థాగత నిర్మాణ సన్నాహక సమీక్షా సమావేశంఖకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి గురురం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి విశిష్ట అతిథులుగా రాష్ట్ర వాణిజ్య ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, కెయుడిఏ చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అబ్జర్వర్ లింగజీ హాజరవుతున్నారని తెలిపారు. కావున ఇట్టి సమావేశానికి ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, గ్రామ కాంగ్రెస్ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ అభిమానులు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభాకర్ రెడ్డి కోరారు.

## వ్యాసరచన పోటీలో కేం బ్రిడ్జి విద్యార్థి ప్రతిభ

### జిల్లా అధికారులచే ప్రథమ

### బహుమతిని అందుకున్న విద్యార్థి విష్ణు

*కాటారం, జూన్ 26, ప్రభాతవార్త*




కాటారం మండల స్థాయిలో నిర్వహించినటువంటి వ్యాస రచన పోటీలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాల అంతర్జాతీయ దినోత్సవం అనే అంశం పై వ్యాసాన్ని రాసి కాటారం పరిధిలోని అన్ని పాఠశాలల నుండి ప్రథమ స్థానాల్లో నిలిచారు. గురువారం నిర్వహించినటువంటి జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో పాల్గొని ప్రథమ స్థానాన్ని పొందిన కేంబ్రిడ్జి హై స్కూల్ విద్యార్థి సీల. విష్ణు సాధించిన ఘనతకి జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ ఎస్. పి లచే అభినందన పత్రాన్ని మరియు జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని అందుకున్నట్లు పాఠశాల యజమాన్యం వెల్లడించింది . ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జిల్లా విద్యాశాఖాధికారి(డిఈఓ), జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ (డిడబ్ల్యు ఓ) ముఖ్య అతిథులుగా పాల్గొన్నట్లు తెలిపారు.

## కాటారం డీఎస్పీ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*కాటారం, జూన్ 26, ప్రభాతవార్త*



ఇటీవలే కాటారం నూతన డీఎస్పీ గా విధుల్లో చేరిన అమరాగాని సూర్య నారాయణని మర్యాద పూర్వకంగా కలిసి శాంతి భద్రతల గురించి చర్చించి, ఇటీవలే జరిగిన ప్రమాదాల గురించి మాట్లాడి నేషనల్ హైవే పైన అక్కడక్కడా మరియు జన సంచారం ఉన్నా ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలనీ తెలియజేశారు. డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలను అరికట్టాలి సూచించారు...ఈ మేరకు డిఎస్పి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.అనంతరం శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది... కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలినేని నవీన్ రావ్, తెప్పల దేవేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, దబ్బెట రాజేష్, ఆకుదారి ప్రభాకర్, తెప్పల నరేష్, మొగిలి రాజ్ కుమార్, ఎనగంటి తిరుపతి, కోడిపెల్లి రాము, జిల్లెల్ల సాగర్, పొనగంటి రవితేజ, జంజర్ల రంజిత్,కోడిపెల్లి సాగర్, రౌతు మల్లన్న, తోటపల్లి సంపత్, సెలవోజ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పోస్టర్‌ను విడుదల చేసిన అధికారులు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలో కేంద్ర గ్రంథాలయంలో ప్రపంచ మాదక ద్రవ్యాలవాడకం, రవాణ, నిరోధకం గురించి అవగాహనకు సంబంధించిన పోస్టర్‌ను గ్రంథాలయ మెంబర్ ఇంచార్జ్ డాక్టర్ బి.రాధిక రాణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ రాధిక, లైబ్రరీ ఇంచార్జ్ ఇసాక్ ప్రభాకర్, లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జవహర్, విద్యార్థులు, లైబ్రరీ సిబ్బంది కలిసి మాదక ద్రవ్యాలు వాడకూడదని, వాడబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు.



# మాదకద్రవ్య నిర్మూలనకు యువత సైనికులుగా పనిచేయాలి

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 26:

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) వడ్డేపల్లి, హనుమకొండ విద్యార్థినులు జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్య వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, మాదకద్రవ్య వ్యసన రహిత సమాజాన్ని సాధించడంలో పింగిళి మహిళా కళాశాల ఎన్ సి సి క్యాడెట్లు సైనికులుగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు తీసిన ర్యాలీ అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో "మాదకద్రవ్య వినియోగము సమాజంపై కలిగే దుష్ప్రభావాలు" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ కమిటీ కోఆర్డినేటర్, ఎన్సిసి



కోఆర్డినేటర్ డా. బండారి సువర్ణ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మమత కవిత , రామారత్నమాలలు పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, కే శ్రీనివాస్, పిడి సుజాత, ఎస్. మధు, భోధన ,బోధనేతర సిబ్బంది తదితరులు విజేతలైన విద్యార్థినులను అభినందించారు.




## తెలుగు భాషోపాధ్యాయులు వలస పైడికి తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 27 :



స్థానిక మర్కజి ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న వలస పైడి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం , పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న పర్యవేక్షణలో "తెలంగాణలోని మాల ఉపకులాల సామాజిక సాంస్కృతిక జీవితం సాహిత్య పరిశీలన " అనే అంశంపై చేసిన పరిశోధనకి పిహెచ్.డి (డాక్టరేట్) పట్టా ప్రదానం చేస్తున్నట్లు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే. హనుమంతరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈయన 2017లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో పాటు అనేక అవార్డులు అందుకున్నారు. కవిగా ఇప్పటికే 11 పుస్తకాలు రచించారు. వాటిలో వచన కవిత్వం ,గేయ కవిత్వం, నాటికలు ఉన్నాయి. వ్యాఖ్యాతగా అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో సేవలందిస్తున్నారు. డాక్టరేట్ అందుకున్న వలస పైడికి ప్రధానోపాధ్యాయులు జీ.వి. రామారావుతో పాటు ఉపాధ్యాయ బృందం, ఆచార్య బన్నా అయిలయ్య, డాక్టర్ లేతాకుల వెంకటరామిరెడ్డి తదితరులు శుభాకాంక్షలు అందజేశారు.

## మెరుగైన వైద్య సేవలను అందించాలి

ప్రభాతవార్త సుబేదారి:

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి విభాగం, వ్యాక్సిన్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్ ని కలెక్టర్ పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో పరీక్షలు నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించి, ఇండెంట్



నమోదును ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన పేషంట్స్ తో కలెక్టర్ మాట్లాడారు.

# అనర్థాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి

. కలెక్టర్ స్నేహ శబరీష్..ప్రభాతవార్త సుబేదారి:



మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజానికి కలిగే అనర్థాలను గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పోలీస్, తదితర ప్రభుత్వ శాఖల తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఎన్సిసి కేడేట్లతో నక్కలగుట్ట నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అదాలత్ సర్కిల్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరగా ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం మాదకద్రవ్యాల దుర్వినియోగం ఇంతగా లేదన్నారు. సమాజానికి మహమ్మారిలా మారిన మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పాఠశాలల నుండే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు చెబుతున్నాయని అన్నారు. పిల్లలతో మాట్లాడటం ద్వారా ఇష్టాలు, లక్ష్యాలు తెలుస్తాయని , ఒకవేళ మంచికి భిన్నమైన ఆలోచనలు ఉన్నట్లయితే వాటిని ఆపే అవకాశం లభిస్తుందన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని, వాటికి దూరంగా ఉంటామని విద్యార్థులు, యువత చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## కేడీసీలో యాంటి డ్రగ్ దినోత్సవ ర్యాలీ

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 26:



స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్ ) హన్మ కొండ జాతీయ సేవా పథకం, యాంటీ డ్రగ్ కమిటీ వారిచే అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సును ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా, గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించకుండా ఉండడమే కాకుండా ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులచే అధ్యాపక బృందముచే మత్తు పదార్థాలను సేవించకుండా ఉంటామని మాదకద్రవ్యాల జోలికి వెళ్ళమని ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ రజనీ లత గారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ ,డాక్టర్ సీతారాం, కళాశాల యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ శశికాంత్ సభ్యులు డాక్టర్ వీరన్న, డాక్టర్ రమేష్ ఎన్సిసి కేర్ డాక్టర్ ప్రసూన, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్, ల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ రవికుమార్ , అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు. అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు అందరూ కళాశాల ప్రాంగణం నుండి ర్యాలీ నిర్వహిస్తూ " డ్రగ్స్ మాకు వద్దు ప్రాణమే ముద్దు . డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం మా బాధ్యత" అంటూ నినదించారు.

## ట్రాఫిక్ జామ్ పాపం ఎవరిదీ ? పురపాలకులదా? పోలీసులదా?

( పరకాల ప్రభాత వార్త)

పరకాల పురపాలక పరిధిలోని ప్రధాన రహదారుల్లో ఏర్పడే ట్రాఫిక్ జామ్ పాపానికి బాధ్యులెవరని జనం ప్రశ్నిస్తున్నారు. కొందరైతే వాహనాలను రోడ్లమీదనే నిలిపి బాతాఖాని కొడుతుంటారు. పగలబడి నవ్వుకుంటుంటారు. తమ వెనుక ముందు నిలిచిన వాహనదారులు హారన్ కొట్టిన ఉలుకు పలుకు ఉండదు పట్టణంలో ప్రజలకు ఎదురవుతున్న ప్రధాన సమస్యల పట్ల కనీస దృష్టి కూడా సారించడం లేదని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ట్రాఫిక్ జామ్ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత పురపాలకులకు, పోలీసులకు లేదా అని జనం నిలదీస్తున్నారు. ప్రధానంగా ట్రాఫిక్ జామ్ కు గురవుతున్న ప్రధాన రహదారులు ఇవే కూరగాయల మార్కెట్ ఇరువైపుల రోడ్డు, వెల్లంపల్లి రోడ్డు, సిఎస్ఐ పట్టణ ప్రధాన రహదారి మార్గాలు. కూరగాయల మార్కెట్ కు వెళ్లే రహదారులు నిత్యం రద్దీగా ఉంటాయి. అదే సమయంలో పాఠశాలలకు చెందిన వ్యాన్ లు కూడా విద్యార్థులను పాఠశాలకు చేర్చడానికి తిరుగుతుంటాయి. కాగా ఆ సమయంలో కూరగాయలు, చేపలు, మాంసము ఖరీదు చేయడానికి వచ్చే వినియోగదారులు పార్కింగ్ లేకపోవడంతో రహదారి పైనే నిలిపి వేయడం ప్రధాన సమస్య. అలాగే వెల్లంపల్లి రోడ్డులో రెండు చోట్ల ఆటోల అడ్డాలు ఉంటాయి. వాటిని రోడ్లపైనే నిలిపి ప్రయాణికుల కోసం వేచి ఉండడం గమనార్హం. ఆ వైపు షాపింగ్ కు వచ్చిన వారు వాహనాలను రోడ్డుపైనే నిలపడం గమనార్హం. అలాగే బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ నుంచి పరకాల పట్టణంలోకి వెళ్లడానికి సిఎస్ఐ రోడ్డు ప్రధానంగా మారింది. ఈ దారిలో ఆవారాగాళ్ళు, వైట్ కాలర్ లు, రౌడీయిజం చెలాయించేవారు అడ్డాగా చేసుకుని ఒక టీ కొట్టు వద్ద జమ కూడడం, గంటల కొద్ది పిచ్చాపాటితో పాటు సెటిల్మెంట్ల గురించి చర్చించుకోవడం నిత్యకృత్యం. వాళ్లకు చెందిన వాహనాలు నడిరోడ్డు మీదనే. విచిత్రమేమిటంటే ఇతరుల వాహనాలను ఫోటోలు తీసి నోటీసులు పంపడం గమనార్హం. ఇంతకంటే ఘోరం ఏమిటంటే 108 అంబులెన్స్ వస్తే దానికి దారి ఉండదు. వాహనాలు తొలగించే వరకు ఆగాల్సిందే. ఇది పట్టణంలోని అన్ని ప్రధాన రహదారుల్లో ఎదురవుతున్న ప్రమాద ఘంటికలు. అయినా అధికారుల్లో తాబేలు లాంటి నడకలేదు. అంతకుమించి చీమకుట్టినట్లు కూడా కనిపించడం లేదు. వేతనాలు తప్ప... విధులు సున్నా!



## ప్రవేటు ఎలక్ట్రికల్ బస్సుల కన్సల్టెన్సీల కార్మిక దోపిడీ అరికట్టాలి

జూన్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :జె బి ఎం ఎలక్ట్రికల్ బస్సుల కన్సల్టెన్సీలైన శ్రీ బాలాజీ,సిల్ కాన్ కు చెందిన వారు జేబీఎం బస్సులపై పనిచేస్తున్న కార్మికుల జీతాల నుండి పి ఎఫ్ డబ్బులు రికవరీ చేసుకొని 5 నెలలుగా ఆ డబ్బును పి ఎఫ్ లో జమ చేయకుండా స్వంతానికి వాడుకోవడం అన్యాయం అని వెంటనే ఆ డబ్బును వారి పి ఎఫ్ ట్రస్ట్ లో జమ చేయాలనీ ఈదురు వెంకన్న డిమాండ్ చేసారు. గత 5 నెలల నుండి జేబీఎం బస్సులపై పనిచేసే సిబ్బంది జీతాల నుండి పి ఎఫ్ పేరుతో నెలకు 3000 రూపాయలు కట్ చేసుకొని అట్టి డబ్బులను పి ఎఫ్ లో జమచేయక పోవడాన్ని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

# శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండించాలి



**ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :** ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై దాడి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలనీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు.తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామంలో శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించి జరిగిన సంఘటన విషయాల గురించి క్లుప్తంగా తెలుసుకున్న ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజ బిక్షపతి గౌడ్అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు రథసారథులు అయిన జర్నలిస్టులపై దాడి చేయడం సిగ్గుచేటు అని ముంజాల అన్నారు నిరుపేదల బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న జనం నేత జనం కోసం పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేయడం పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రజల పక్షాన మాట్లాడుతున్న జర్నలిస్టులపై దాడి చేయడం అజ్ఞానానికి అవివేకానికి నిదర్శనం అని ముంజల అన్నారు. ప్రజల పక్షాన నిలబడుతున్న జర్నలిస్టులపై దాడుల ప్రశ్నించే గొంతుకను మూసివేయాలని అనుకోవడం అవివేకానికి నిదర్శనం అని ముంజాల అన్నారు. పత్రికకు స్వేచ్ఛ లేదా వాస్తవాలు రాయకూడదా పత్రికలు ఏం చెప్తున్నాయి అర్హులైన నిరుపేదలైన బీదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అడుగుతున్నాయి. దానికి తప్ప మీరే చెప్పండి భౌతికంగా దాడి చేయడం ఎంతవరకు న్యాయం ఏమైనా సమస్యలు ఉంటే కూర్చొని చర్చించుకోవాలి మాట్లాడు కోవాలి కానీ రౌడీషీటర్ల ప్రవర్తించ కూడదు. అధికారంలో ఉన్నం కాదని ఇష్టం వచ్చినట్లు చేయకూడదు ప్రజల నిర్ణయానికి కట్టుబడి పని చేయాలి. ప్రజల కోసం పరిచయాలు బీద వర్గాల కోసం పనిచేయాలి. అన్ని వర్గాల ప్రజలు ఓట్లేస్తే గెలిచినామనే విషయాన్ని మర్చిపోకూడదనీ నియంతల వ్యవహరించకూడదు. ఎవరైనా ఏదో ఒక రోజు ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదు ప్రజలకు మంచి పని చేస్తే ప్రజల గుర్తిస్తారు. హిట్లర్ల వ్యవహరించకూడదు. కాలగర్భంలో కలిసిపోతారు. అందుకే ఆలోచించి పని చేయాలి మంచి పని చేస్తే సామాన్య ప్రజల బీద ప్రజల పక్షాన నిలబడితే ప్రజలలో చిరస్థాయిగా మంచి పేరు ఉంటుంది లేకుంటే ప్రజలలో చెడ్డ పేరు వస్తుంది. ఎంత సంపాదించిన ముఖ్యం కాదు ఎన్ని కోట్లు సంపాదించిన ముఖ్యం కాదు మంచి పని చేసిన మా అని ముఖ్యం ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోవాలి చాలామంది ప్రజాప్రతినిధులు కాలగర్భంలో కలిసిపోయినారు వాళ్ళ అడ్రస్ గల్లంతయింది. అది మర్చిపోకూడదు పదవులు ముఖ్యం కాదు పదవులు శాశ్వతం కాదు చేసిన పని శాశ్వతం అవగాహన లేక ఇష్టం వచ్చినట్లు చేయడం మంచిది కాదు అని ముంజాల అన్నారు ముంజల బిక్షపతి వెంట ఉన్నవారు విద్యావంతుల వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాదండి దేవేందర్ ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు దొనికెల లత ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకులు పావురాల బిక్షపతి గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు తదితరులు బిక్షపతి వెంట ఉన్నారు. సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించిన వారిలో ప్రజా సంఘ నాయకులు ఉన్నారు.

## విలేఖరి పై దాడి అమానుషం నిందితులను కఠినంగా శిక్షించాలి

### ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య



**ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :** తాడువాయి మండల విలేఖరి శ్రీకాంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లలో జరిగిఅవినీతిపై వార్త రాస్తే విలేక రిపై దాడులు చేస్తారా! ప్రజల తరఫున పనిచేస్తున్న పత్రికగా విలేకరును టార్గెట్ చేస్తూ వెంబడిస్తూ దాడి చేయడం హేయమైన చర్య అని ఎం సి పి ఐ పార్టీ జిల్లా కమిటీ ఖండించింది. మీపై వచ్చిన ఆరోపణ నిజంగాదని కౌంటర్ గా ప్రకటనలు ఇవ్వాలే తప్ప దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని ఎం సి పి ఐ యూ పార్టీ ములుగు జిల్లా కమిటీ తీవ్రంగా పేర్కొంది. ప్రజాస్వామ్య పద్ధతిలో పని చేయవలసిన బాధ్యత రాజకీయ నాయకులపై ఉంది. గుండాయిజం చేస్తుంటే పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా రాజకీయ పార్టీ నాయకులు అధికార పార్టీ అండ ఉన్నదని దుశ్చర్యలకు పాల్పడితే ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు వాస్తవాలు ప్రజలకు తెలియవలసిన విషయం పత్రికలకు ఆ బాధ్యత ఉన్నది. ప్రజాస్వామ్యానికి పట్టుబొమ్మాయిలు ఫ్రంట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా పనిచేయవలసిన బాధ్యత రాజ్యాంగం కల్పించిన హక్కులోభాగం ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరులపై దాడులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందడం ఓ వరం

### బాక్సింగ్ ఇండియా కోచ్, క్రీడా పాఠశాలల పరిశీలకులు ఆనంద్ భాస్కర్



**ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :** క్రీడా పాఠశాలలో ప్రవేశాలు పొందడం ఒక వరమని,దాని ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని బాక్సింగ్ ఇండియా కోచ్, ములుగు జిల్లా క్రీడా పాఠశాలల (అబ్జర్వర్) పరిశీలకులు ఆనంద్ భాస్కర్ అన్నారు.ములుగు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని హాకీంపేట్, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ప్రవేశాల ప్రక్రియను జాకారం హాస్టల్లో నిర్వహించారు.డివైఎస్ఓ సర్దార్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆనంద్ భాస్కర్ మాట్లాడారు. విద్యార్థులకు క్రీడా మెలుకువలు వివరించి, స్పోర్ట్స్ స్కూల్ లో అడ్మిషన్ పొందిన వారి జీవన విధానాన్ని మారుస్తుందని ఆయన అన్నారు.అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు 9 క్రీడాంశాలలో ఫిజికల్ టెస్టులు నిర్వహించి, జిల్లా నుండి క్రీడాకారులను ఎంపికచేశారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

**ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :** రాష్ట్ర జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు




మారం జగదీశ్వర్ అధ్యక్షతన ఎస్. ఎం. హుసేని ముజీబ్ ప్రధాన కార్యదర్శిగా టిఎన్జివోస్ భవన్ నాంపల్లి, హైదరాబాద్ నందు రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. మిస్సమ్మ విషయంలో ఉద్యోగుల పలు సమస్యల పైన తీర్మానాలను ఆమోదించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు పాల్గొని ప్రసంగిస్తూ ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల 57 సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిలో 16 సమస్యలను పరిష్కరించినందుకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మిగిలిన అన్ని సమస్యలను అతి త్వరలో పరిష్కరించే ప్రయత్నం చేయాలని వారికి విన్నవించడం జరిగింది. ములుగు జిల్లా పక్షాన అధ్యక్ష కార్యదర్శులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య పాల్గొన్నారు.

# ములుగు వార్త

## యువత డ్రగ్స్ బారిన పడవద్దు

**ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :**




రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కళాశాల ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ఈరోజుల్లో చాలా మంది యువత మత్తు బారిన పడి ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,డ్రగ్స్, గంజాయి సేవించడం వలన క్యాన్సర్ రావడానికి ఒక కారణమని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పోరిక మోహన్ లాల్, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై. రాజమణి, మెడికల్ మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పైన దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి

### కలెక్టర్ మరియు ఎస్పిలకు విజ్ఞప్తి చేసి సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్



**ములుగు, జూన్ 26, ప్రభాత వార్త :** తాడ్వాయి మండలం లో ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ గా పని చేస్తున్నా శ్రీకాంత్ రెడ్డి పైన తప్పుడు గా వార్తలు రాశారని కొందరు దాడి చేయడం హేమమైన చర్య అని వారిని తక్షణమే అరెస్ట్ చేయాలనీ సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ అధికారులను ఒక ప్రకటనలో కోరారు. ఒక వేల తప్పుడు వార్తలు రాస్తే అక్కడ ఉన్నా నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఇలా దాడులు చేయడం సమంజసం కాదని అన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడు తూ ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి కానీ దాడులు చేయడం సమంజసం కాదని రవిగౌడ్ అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు నిరంతరం వారధి గా పని చేస్తున్నాకలం కార్మికుల పైనదాడులు సరి అయింది కాదని అన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కావద్దని రవిగౌడ్ అన్నారు.

## ధర్తి తో అదివాసీలకు ఎంత గానో మేలు

**కొత్తగూడ జూన్ 26 ప్రభాత వార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తి తో అదివాసి ప్రాంతాల అభివృద్ధికి ఎంత గానో ఉపయోగ పాడుతాయని స్పెషల్ ఆఫీసర్ ఈసం నారాయణరావు , పూనెం పూర్ణచంద్రరావు అన్నారు. గురువారం మండలం లోని గోవిందపూర్ గ్రామపంచాయితి కార్యాలయంలో ధర్తి సమావేశం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిర్సా ముండా 150 వ, జయంతి సందర్భంగా ఆదివాసి ఆవాస ప్రాంతాలలో ధర్తి ఆభా కార్యక్రమము నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం ద్వారా ఎంపి జాన్మన్, విద్యా, వైద్య, విద్యుత్తు, ఆధార్ రేషన్, రోడ్లు, పక్కా ఇళు, పి.యం. కిసాక్ ఆ యుస్మాన్ భారత్ లాంటి పథాకల పై అవగాహన సదస్సు నిర్వహించి పై పథకాలపై గ్రామ ఆదావాసిలకు అవగాహన చేయడం జరినదన్నారు. దీనిలో భాగంగా ఈ రోజు గోవిందాపూర్ గ్రామములో జరిగిన కార్యాక్రమములో స్పెషలెపీసర్ ఈసం. కారాయణరావు, పునెం. పూర్ణచందరరావు మరియు పంచాయితి కార్యదర్శి పుల్సం. కృష్ణ అదివాసి ప్రజలు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 26*

: అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ మరియుహైస్కూల్ విద్యార్థులు మాదక ద్రవ్య వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు అనంతరం ఎంజీఎం కూడలి వద్ద ఎన్జీవోస్ ,డ్వాక్రా గ్రూప్స్ ఇతర మహిళా సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చారు ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద మరియు మేయర్ గుండు సుధారాణి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా గౌరవ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన కోసమే ప్రయత్నించాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అలాగే చుట్టుపక్కల ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్న, కలిగి ఉన్నా సంబంధిత సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత (లేని )రాష్ట్రంగా చేయడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. అనంతరం




ఏవీవీఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు తయారుచేసిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి అభినందించారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఈస్ట్ డిసిపి అంకిత్, డిఎంహెచ్వో సాంబశివరావు, హరి ప్రసాద్, జయసింహా ,జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి ,డీఈవో జ్ఞానేశ్వర్ ,కళాశాల ప్రిన్సిపాల్ భుజంగ రెడ్డి, డి పి ఆర్ ఆయుఖాన్,ట్రాఫిక్ సిఐ రామకృష్ణ ,లా అండ్ ఆర్డర్ సిఐ బి గోపి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు మోడల్ హౌస్ శ్రేయస్కరం

*(పరకాల ప్రభాత వార్త)*

ప్రభుత్వం నిరుపేదలైన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు మోడల్ హౌస్ నిర్మించి ఇచ్చినట్లయితే వారి సొంతింటి కల నెరవేరుతుందని అనుభవజ్ఞులు చెబుతున్నారు. గత పాలకులకు నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తామని నమ్మబలికారు. తీరా ఆ లబ్ధిదారుల్లో పార్టీ అనుయాయులే భాగస్వాములై లాభపడ్డారు. అసలైన నిరుపేదలు ఢీలాపడ్డారు. గతంలోనూ సొంతింటి జాగ వారికి డబుల్ బెడ్ రూం మంజూరు చేసిన వాగ్దానం పదేండ్లు గడిచినా ప్రయోజనం చేకూర్చలేదు. కాగా ప్రస్తుత ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరిస్తూ అర్హులైన పేదలందరికీ జాగా ఉంటే నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తామని వాగ్దానం అమలుకు శ్రీకారం చుట్టింది. భారీగా పెరిగిన ఇనుము, ఇటుక, సిమెంట్, ఇసుక ధరలతో రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి కాదని భవన నిర్మాణ కార్మికులు స్పష్టం చేయడంతో ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి సాహసం చేయలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మలేషియా టెక్నాలజీతో రూ.5 లక్షల్లోనే మోడల్ హౌస్ నిర్మాణాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టింది. 45 గజాల స్థలంలోనే కేవలం 15 రోజుల్లోనే మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పడంతో అదనంగా డబ్బులు పెట్టుకోలేని నిరుపేదలకు కాస్తంత ఊరట లభించినట్లయింది.మొదటి ప్రాధాన్యత ఇచ్చిన సొంత జాగా కలిగిన వారికి మోడల్ హౌజ్ నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు. జాగా లేని వారికి స్థలంతో పాటు మోడల్ హౌజ్ నిర్మాణం చేపిచ్చినట్లయితే ఇందిరమ్మ ఇంటికి సార్థకత ఏర్పడుతుందని అంటున్నారు. అలాగే నిరుపేదల సొంతింటి కల సాకారమవుతుందని అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కు దరఖాస్తుల ఆహ్వాన కరపత్రాన్ని విడుదల

*ప్రభాతవార్త సుబేదారి:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్ నెం 14 కె.బి.ఆర్ పార్క్ కు ఎదురుగా, హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యు.పి.ఎస్.సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి.యస్.ఎ.టి) 202526 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలకు చెందిన నిరుద్యోగులైన, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి. మరియు మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే జులై 7 వరకు దరఖాస్తు జేసుకోవలసిందిగా కోరడమైనది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 13.07.2025 రోజున ఎంపిక పరీక్షా నిర్వహించడం జరుగుతుంది. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్



ప్రిలిమినరీ పరీక్షకు 10 మసాలా పాటు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావునా అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖా సంచాలకులు డాక్టర్.కె. జగన్ మోహన్, ఇంచార్జి సెక్రెటరీ ఆలీవేలు,50వ కార్పొరేటర్ నెక్కొండ కిషన్, సీనియర్ అసిస్టెంట్ నిఖిల్ జూనియర్ అసిస్టెంట్ సంతోష్, కాంగ్రెస్ నాయకులు సృజన్ కాంత్, దయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి సహకరించాలి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల జూన్ 26 (ప్రభాత వార్త)*

పరకాల పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలో టి యు ఎఫ్ఐడి సి నిధులతో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం సీఎంఎస్ గోదాం కాలనీ, యూనియన్ బ్యాంక్ ప్రాంతం, బస్టాండ్ పరిసర తదితర ప్రాంతాలను పరిశీలించారు. డిపిఆర్ కి అనుగుణంగా పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పరకాల మున్సిపాలిటీని సుందరీకరణ చేసి అభివృద్ధిలో ముందు ఉంచాలని,మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలన్నారు.మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

*పరకాల జూన్ 26 (ప్రభాత వార్త)*




యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ అన్నారు. గురువారం దామెర మండలంలోని కేర్ ఫార్మసీ కాలేజీలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల, వాటి దుష్ప్రభావాలు పట్ల అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టి లాంటిదని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి, ఎవరైనా విక్రయించిన, రవాణా చేసిన సమాచారం తెలియజేయాలని తెలిపారు. సమాజంలో రోజురోజుకు యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలై బంగారు జీవితాలను ఆగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, సమ్మయ్య, విజయ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవికృష్ణ, అధ్యాపకులు రమ్య, స్వాతి, కీర్తి,స్నిగ్ధ, నాగరాజు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నాడు దేశవ్యాప్తంగా...నేడు తెలంగాణ లో రైతు రుణమాఫీ

**పరకాల జూన్ 26 (ప్రభాత వార్త )** నాడు దేశవ్యాప్తంగా.... నేడు తెలంగాణలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అబినయ్ గౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. మళ్లీ తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ.21 వేల కోట్లు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చెల్లించిందని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత మాత్రమేనని అన్నారు. తొలకరికి ముందే రైతులకు పెట్టుబడిసాయం అందించిన తొలి ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలిచిందన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి నాంది పలికి తెలంగాణ రైతాంగానికి రైతు భరోసా తో పాటు యావత్ కాంగ్రెస్ కుటుంబానికి నైతిక భరోసాను కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులకు రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## పౌర హక్కుల పరిరక్షణలో ఓంకార్ పాత్ర మరువలేనిది

*హన్మకొండ టౌన్ : జూన్ 26, ప్రభాతవార్త,*

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పౌర హక్కుల పరిరక్షణకై అమరజీవి కామ్రేడ్ ఓంకార్ పాత్ర మరువలేనిదని ఓంకార్ ఎం సి పి ఐ (యు) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. కామ్రేడ్ ఓంకార్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం హనుమకొండ సిటీ డిగ్రీ మహిళా కాలేజీలో ఎం సి పి ఐ (యు) పార్టీ ఏర్పాటుచేసిన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎన్ రెడ్డి హంస రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓంకార్ ప్రజల గొంతుగా పని చేశారని అన్నారు. ముఖ్యంగా రైతు, విద్యార్థి, కార్మిక, కర్షక సమస్యలపై అసెంబ్లీలో, ప్రజా క్షేత్రంలో ధారణంగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. భారత రాజ్యాంగంలోని 11వ భాగంలో ఆర్టికల్స్ 14 18, 19 22 23 24 లలో పొందుపరిచిన ఆరు ప్రాథమిక హక్కులు సమానత్వ హక్కు, స్వేచ్ఛ హక్కు, దోపిడీకి వ్యతిరేకంగా హక్కు, మత స్వేచ్ఛ హక్కు, సాంస్కృతిక మరియు విద్యా హక్కులు, రాజ్యాంగ పరిష్కారాల హక్కు భారతీయులందరూ భారత పౌరులుగా శాంతియుతంగా తమ జీవితాలను గడపగలిగే స్వేచ్ఛలకు హామీ ఇస్తాయి. కానీ గత 75 సంవత్సరాల్లో పాలకవర్గాలు రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యం పౌర హక్కుల భావ ప్రకటన స్వేచ్ఛను లౌకిక వాదాన్ని కాలరాసాయని అన్నారు. ముఖ్యంగా 1975 సంవత్సరంలో ఎమర్జెన్సీ సమయంలో అన్ని రకాల ప్రజాస్వామిక పత్రిక స్వేచ్ఛను హరించివేసి ప్రజాస్వామ్యకులను ప్రతిపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేసి జైల్లో పెట్టారని అన్నారు. అనేక రకాల చిత్రహింసలకు గురి చేశారన్నారు. దేశవ్యాప్తంగా ఎన్కౌంటర్ల పేరుతో చాలామంది చంపబడ్డారు అని అన్నారు. పార్టీ వారిని కూడా అక్రమంగా అరెస్టు చేయించిన ఘనత ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రభుత్వం ది అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎమర్జెన్సీ కాలంలో ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఎన్కౌంటర్ల పేరుతో అనేకమంది నక్సలైట్లను కాల్చి చంపారని, అందులో పొట్ల రామనరసయ్య ను అక్రమంగా పట్టుకొని నర్సంపేట పాకాల అడవుల్లో చిలకల గుట్టకు తీసుకువచ్చి అతి కిరాతకంగా కాల్చి చంపారని అన్నారు.

## సాహు మహారాజ్ స్ఫూర్తితో బి.సి రాజకీయ వాటాకై పోరాటం

*జూన్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*




: భారత దేశానికి స్వాతంత్రం రాకముందే పరాయి పాలనలో జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించిన సాహు మహారాజ్ స్ఫూర్తితో స్థానిక సంస్థలతో పాటు, చట్టసభల్లో బి.సి ల వాటా సాధించాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ తొలి రిజర్వేషన్ సృష్టికర్త సాహు మహారాజ్ తన సంస్థానంలో అన్ని సామాజిక వర్గాల ప్రజల జనాభా దామాషా ప్రకారం సకల సామాజిక రంగాల్లో సమాన హక్కులు కల్పిస్తూ అందరికీ రిజర్వేషన్లు అందించిన సాహు మహారాజ్ తన పట్టాభిషేకం నాడు జరిగినటువంటి అవమానాన్ని గమనించి ప్రజలంతా స్వాభిమానంతో జీవించే పాలన కోసం ఎన్నో సంస్కరణలు చేశారని, పూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ అమలులో భాగంగా అంటరానితనాన్ని రూపుమాపేందుకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు.

### డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో

# ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**-జిల్లా మహిళా,శిశుసంక్షేమశాఖ, విద్యా, వైద్యశాఖ, పోలీస్‌శాఖల ఆద్వర్యంలో భారిర్యాలీ**

*మహబూబాబాద్ బ్యూరో, జూన్26 ప్రభాతవార్త:*

సమాజానికి మహమ్మారిలా మారిన మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని పూర్తిస్థాయిలో





వ్యతిరేకిస్తు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్‌శాఖల సంయుక్తంగా జిల్లాకోర్టు, ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ముఖ్యఅతిధిగా పాల్గొని జిల్లా ఎస్పి సుదీర్‌రాంనాథ్ కేకన్. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టోప్పో, లతో కలిసి పచ్చజెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఉపాద్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు, మహిళలు, అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్లకార్డులు చేతబూని డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేస్తు ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం నుండి నెహ్రుసెంటర్, ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి కోర్టు సెంటర్ వరకు చేరుకుంది. ఈసందర్బంగా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ మాట్లాడుతు డ్రగ్స్ వ్యతిరేకం పాఠశాలల స్థాయి నుండియే అవగాహణ కార్యక్రమాలు చేపట్టాలని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు అంటున్నారన్నారు. యువత మత్తు పదార్థాల భారిన పడరాదని, వాటిభారిన పడితే బంగారు భవిష్యత్‌ను కోల్పయినట్లేనని సూచించారు. స్వచ్ఛందసంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకునే నిర్ణయాలతోనే మత్తు పదార్థాల నియంత్రణకు వీలుకలుగుతుందన్నారు. ఉపాద్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులతో నిరంతరం వారి అభిప్రాయాల తెలుసుకుంటు, ప్రవర్తనలను ఎప్పటికప్పుడు గమనిస్తు ఉండాలని సూచించారు. విద్యార్థుల ఇష్టాలు, లక్ష్యాలు ఒకవేళ మంచికి భిన్నంగా ఉన్నట్లైయితే వాటిని సక్రమైన ప్రవర్తనలకు మార్పు చేయుటకు వీలు అవుతుందన్నారు. సమాజంలో మార్పుకు ఉపాద్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పునాది వేయగలుగుతామన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నార్కోటిక్స్ బూరో ఎంతో ముక్యమైనదన్నారు. డ్రగ్స్ నియంత్రణంలో పోలీస్‌శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, పాఠశాల స్థాయి నుండియే డ్రగ్స్‌పై అవగాహన ఉండాలని తద్వారా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం సుగమమం అవుతుందని జిల్లాఎస్పి సుదీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. అనంతరం ప్లెడ్జ్‌వాల్‌పై డ్రగ్స్ నియంత్రణకై సంతకాలు సేకరించారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి ధనమ్మ, అడిషనల్ ఎస్పి తిరుపతిరావు, ఎక్సైజ్ అధికారి కిరణ్, మహబూబాబద్ తహశీల్దార్ రాజేశ్వర్. జిల్లా చైల్డ్ ప్రోటేక్షన్ చైర్మన్ నాగావాణి, సఖి సిబ్బంది, ఆశావర్కర్లు, మహిళలు, ఉపాద్యాయులు, తదితరులున్నారు.

## బాధ్యతతో ఉన్నప్పుడే మాదకద్రవ్యాల భారీ నుంచి రక్షించబడుతాం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 ప్రభాతవార్త :*

బాధ్యతతో ఉన్నప్పుడే మాదకద్రవ్యాల భారినుంచి రక్షించబడుతాం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం, హన్మకొండ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంయక్త నిర్వహణలో, ఈనెల 26న అంతర్జాతీయ డ్రగ్ దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో జాతీయసేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర, బోధనా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. కాకతీయ యూనివర్సిటీ డ్రగ్ ఫ్రీ యూనివర్సిటీ అని, క్షణిక ఆనందం కోసం తప్పటిఅడుగు వేయవద్దు అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన హన్మకొండ జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి, జిల్లా లీగల్



సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ కే.పట్టాభి రామారావు మాట్లాడుతూ బావిభారత యువత మత్తు పదార్థాలపై యుద్ధం చేయాలన్నారు. డ్రగ్స్ దుష్పరిణమలతో జీవితం నాశనం చేసుకోకుండా, మంచి భవిష్యత్ నిర్మించుకోవాలి అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ డ్రగ్స్‌కు జీవితాన్ని బానిస చేసుకోవద్దు అని, తల్లిదండ్రులు పిల్లలను కనిపెడుతూ ఉండాలన్నారు. పాలకమండలి సభ్యురాలు, కే. అనితారెడ్డి మాట్లాడుతూ యువత టార్గెట్ గా ఉంది అన్నారు. డ్రగ్ బారినపడిన యువత డీఅడిక్షన్ సెంటర్‌లను వాడుకోవాలన్నారు. వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ కే. మాట్లాడుతూ దేశ అబివృద్ధికి గొడ్డలిపెట్టు మాదక ద్రవ్యాల వాడకం అన్నారు. హన్మకొండ జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటీ క్షమా దేశపాండే మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడవద్దు అన్నారు, ఈ సందర్భంగా ఆంటీడ్రగ్",సే నో టు డ్రగ్స్" పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ విషయంలో విద్యార్థులు, ఇతరులు 1908 కు ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. జాతీయ సేవాపథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ టి.రాధిక స్వాగతం పలుకగా, డాక్టర్ సుజాత వందనసమర్పణ గావించారు. పలువురు ప్రోగ్రాం ఆఫీసర్‌లతో పాటు వాలంటీర్‌లు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ ఐదవ, ఆరవసెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 ప్రభాతవార్త :*

మే నెలలో నిర్వహించిన కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ ఐదవ, అరవ సెమిస్టర్ ఫలితాలను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో కలిసి విడుదల చేసినట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల గురువారం ఒకప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఐదవ సెమిస్టర్‌లో 50.56శాతం, డిగ్రీ అరవ సెమిస్టర్‌లో 50.16శాత వచ్చినట్టు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో



అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ ఎం.తిరుమలదేవి, డాక్టర్ పి.వెంకటయ్య, డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య, డాక్టర్ బి.నాగరాజు, డాక్టర్ అసిం ఇక్బాల్, డాక్టర్ పద్మజ, కెమిస్ట్రీ విభాగ అధిపతి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, డాక్టర్ వి.మహేందర్, సహాయ రిజిస్ట్రార్ రామా వెంకటేశ్వర్లు, నాయకపు సమ్మయ్య పాల్గొన్నారు.

## సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సత్య శివప్రసాద్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సత్య శివప్రసాద్‌కు డాక్టరేట్‌ను యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ ప్రకటించారు. డాక్టర్ సత్య శివప్రసాద్ "స్ట్రెంగ్త్ క్యారెక్టారిస్టిక్ ఆఫ్ జిజిబిఎస్ అండ్ ఫ్లైయాష్ బేస్డ్ జియోపాలిమర్ కాంక్రీట్ యూజింగ్ ఓవర్ బర్న్ బ్రిక్స్ యాస్ కోర్స్ అగ్రిగేట్ " అనే సిద్ధాంత గ్రంథాన్ని కిట్స్ కళాశాల అధ్యాపకులు ఆచార్య యం.ఆండాళ్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన డాక్టర్ సత్య శివప్రసాద్ ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయంలోని కో-ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ సత్యశివ ప్రసాద్ అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. డాక్టర్ సత్యశివ ప్రసాద్‌కు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 ప్రభాతవార్త :*



ఎన్నికల మేనిఫెస్టోలో హామీఇచ్చిన మేరకు బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విమర్శించారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇంజనీరింగ్, ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా ప్రభుత్వమే పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తుందని, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల లబ్ధిదారుల సంఖ్యను 300 నుండి 800కి పెంచే ప్రతిపాదన ఫైల్‌పై ముఖ్యమంత్రి సంతకం చేయకుండా ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. బీసీ విద్యార్థులపట్ల ప్రభుత్వ వైఖరి ముఖ్యమంత్రి వైఖరిబిసి విద్యార్థులకి తీవ్రనష్టం చేసేవిధంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకి ఇచ్చిన ఏ ఒక్కహామీని నెరవేర్చలేదని విమర్శించారు. బీసీ నాయకులు డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన నాల్గోతరగతి ఉద్యోగులసంఘం బాధ్యులకు సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలోని కేయూ టెక్నికల్ యూనియన్ ఆఫీసులో ఇటీవల జరిగిన ఎన్నికలలో నూతనంగా ఎన్నుకోబడిన నాలుగో తరగతి ఉద్యోగ సంఘం బాధ్యులకు కేయూ టెక్నికల్ యూనియన్ ఆఫీసులో అధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై పోరాడాలని పిఆర్‌సి విషయంలో ప్రతీఒక్క యూనియన్ బాధ్యత యుతంగా ఉండాలని నితెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శి గుమ్మయ్య,ప్రధాన కార్యదర్శి బొక్క మొగిలి, ఉపాధ్యక్షుడు పి.అంకుస్, వి.ఐలయ్య తిరుమల్ సింగ్, పాషా, మల్లికాంబలను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాము, మెట్టు రవి, నందయ్య, రవికుమార్ ప్రేమసాగర్, వై.బాబు తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి ఆలయంలో శాకంబరీ ఉత్సవాలు ప్రారంభం

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి, ఉదయం 0430లకు నిత్యాహ్నికం పూర్తయిన పిమ్మట అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన జరిపి అమ్మవారి నుండి అనుమతి వచ్చిన మేరకు ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఉత్సవ పూర్వాంగవిధి అర్చకులు నిర్వహించారు. ఉదయం గం++ 11 00లకు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ డా॥ శివసుబ్రహ్మణ్యం మరియు ధర్మకర్తలు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ఎంతో వైభవంగా ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి ఆలయ ఈ.ఓ శ్రీమతి శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు, ధర్మకర్తల మండలి చైర్మన్ డా॥ శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరిరామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం అర్చకులు సహస్ర కలశాభిషేక ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సందర్భంగా గ్రహమఖం మూలమంత్ర హెమం, శాంతి హెమం నిర్వహించిన తదుపరి అమ్మవారికి దాదాపు 2 గంటల సేపు 1008 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అభిషేకం జరుగుతున్నంతసేపు భక్తులు తన్మయత్వంతో ఒక దివ్యానుభూతిని పొందారు. భక్తులంతా సహస్ర కలశాభిషేక అనుభూతిని ఒకరితో మరియొకరు పంచుకున్నారు. అనంతరం అమ్మవారి షడ్బేరాలలో అమ్మవారి ఎదురుగా



ఉన్న బేరాన్ని (మూర్తి) కాళీ మాతగా, మహామండపంలోని బేరాన్ని కామేశ్వరీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. రాత్రి గం++ 0830ని++లకు నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణతో కార్యక్రమాలు పూర్తయ్యాయి. గురువారం సహస్ర కలశాభిషేకానికి బాసాని విశ్వప్రకాశ్ శోభ దంపతులు, డా++ సాయివిక్షి త్ డా++ నిహంతి, కావ్యత్ కంచనకుంట్ల సాంబశివరెడ్డి వినోద దంపతులు మరియు కంచనకుంట్ల శ్రీధర్రెడ్డి కీర్తి దంపతులు దాతలుగా వ్యవహరించారు. అట్లాగే శాకంభరీ నవరాత్ర తిథిమండల దేవతాయాగ దాతలు కాకిరాల నరసింహారావుఇందిర దంపతులు, డా॥ సంతోష్ శ్రీకాంత్డా++ రిదిమ దంపతులు, కౌటిల్య, డా++ పోతాని రాజేశ్వరప్రసాద్డా॥ లలితా దేవి దంపతులు. అంతేగాక అనేకమంది వ్యాపార ప్రముఖులు మరియు వివిధ రంగాల ప్రముఖులు, భక్తులు ఈ కార్యక్రమంలో వందలాదిగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో కమర్షియల్ టాక్స్ డైరెక్టర్ శ్రీమతి హరిత అమ్మవారిని దర్శించుకున్నారు.

# మున్నూరుకాపుల ఆశయసిద్దిని ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్తా

**-మంత్రి కొండ సురేఖ**

సంగెం, జూన్ 26, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపుల ఆశయ సిద్దిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొండ దేవయ్య పటేల్ గురువారం రోజున మంత్రి కొండ సురేఖను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబోకేను అందించారు. కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర మున్నూరుకాపుల సంఘానికి మరోసారి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికైనందులకు మంత్రి సురేఖ కొండ దేవయ్యపటేల్‌ను అభినందించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులు ఎదుర్కొంటున్న పలు అభివృద్ధి ఆర్థిక సమస్యలపై కొండ దేవయ్యపటేల్ వారితో వచ్చిన మున్నూరు కాపు రాష్ట్ర నాయకులతో కలిసి సుదీర్ఘంగా మంత్రి



సురేఖకు దేవయ్యపటేల్ వివరిస్తూ 33 జిల్లాల్లో ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి బాలబాలికల హాస్టల్ భవనాల నిర్మాణం కొరకు 5 కోట్ల నిదులు మంజూరి చేయాలని కుల సంఘాలకు కమిటీ హాల్ నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని హైదరాబాద్‌లోని కోకపేట ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం 20 కోట్లు నిధులు మంజూరి చేయాలని తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులు 80 శాతం పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నారని కాపుల పలు సమస్యలను మంత్రి సురేఖకు విన్నవించారు. ఈ సమస్యలపై స్పందించిన సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలోని వరంగల్, హన్మకొండ మున్నూరుకాపు భవన నిర్మాణం కోసం 7 కోట్ల రూపాయల నిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంజూరి చేశారని మిగతా జిల్లాలకు కూడా భవన నిర్మాణాలకు మంజూరి గావించే దిశగా నావంతు కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పేదరికంలో మగ్గుతున్న మున్నూరుకాపుల సంక్షేమం కోసం వారి విద్య, వైద్య, సౌకర్యాల కోసం అన్ని విధాలుగా ఏర్పాటు చేసి ఆదుకుంటామని ఆమె తెలిపారు. మున్నూరుకాపులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారి సమస్యలన్ని తీరుస్తానని నొక్కి చెప్పారు. మున్నూరు కాపు కార్పొరేషన్ నిధుల గురించి చర్చించి తూచా తప్పకుండా నెరవేర్చే దిశగా సత్వరమే న్యాయం జరిగేలా కృషి చేస్తామని మంత్రి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు నాయకులు, ఆయా గ్రామాల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఉన్నారు.

# విద్యార్థుల నమోదు శాతం పెరగాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

ప్రభాత వార్తా సుబేదారి:

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో విద్యార్థుల నమోదు పై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎంఈవోలతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో గత, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎంతమంది విద్యార్థుల నమోదు జరిగిందనే వివరాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి,



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గురించిన సమాచారాన్ని జిల్లా విద్యా శాఖాధికారి వాసంతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికల గురించి ఇంటర్మీడియట్ విద్యా శాఖ సూపరిఎంటెండెంట్ చంద్రమోళి జిల్లా కలెక్టర్ కు వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎంత శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతిలో చేరారు, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంతమంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకులాలకు వెళ్లారనే వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల నమోదు ఇంకా పెరగాలన్నారు. మూడేళ్ల దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులందరికీ యూనిఫామ్స్ అందాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ ను మూడు వేలు పెంచాలన్నారు. తక్కువ ఎన్ రోల్మెంట్ ఉన్న మండలాల్లో విద్యార్థులు ఎక్కువ నమోదు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, సీఎంఓ సుదర్శన్ రెడ్డి, ఏఎస్సీ రఘు చంద్ర రావు, వివిధ మండలాల ఎంఈఓ లు, సంక్షేమ అధికారులు, సిడిపిఓలు పాల్గొన్నారు.




## 100 కోట్ల నిధులు నియోజకవర్గానికి కేటాయింపు

**ఇంద్రాసేనా రెడ్డి**

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రములో మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రదేనా రెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గానికి సుమారు 100 కోట్ల తో కొత్తపల్లి కరీంనగర్ రోడ్ హుస్నాబాద్ హాస్పిటల్ అప్ గ్రేడేషన్ తో పాటు నియోజకవర్గం లో అనేక శంకుస్థాపన కార్యక్రమం ల కొరకు మన స్థానిక శాసనసభ్యులు గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్న ఆధ్వర్యంలో తుమ్మల నాగేశ్వర్ రావు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దామోదర్ రాజానర్సింహ ఆధ్వర్యములో అభివృద్ధి కార్యక్రమములో పాల్గొంటారని ఈ సందర్భంగ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి అన్నారు వారు మాట్లాడుతూ హుస్నాబాద్ లో జరిగే కార్యక్రమానికి మండల స్థాయి అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు గ్రామస్థాయి అధ్యక్షులు తదితరులు పాల్గొనాలని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డిమీడియాతో తెలియ చేశారు....

## సబ్ రిజిస్టర్ పై ఏసీబీ దాడులు

**చాలన్ కంటే డాక్యుమెంట్ రైటర్ల అధికవసులపై ఫిర్యాదు**

**డాక్యుమెంట్ రైటర్స్ దగ్గర దొరికిన నగదు:**

**ఎసిపి సాంబయ్య**

భీమదేవరపల్లి జూన్ 25 ప్రభాతవార్త:

భీముదేవరపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయం పై ఏసీబీ దాడులు నిర్వహించారు. గురువారం రోజున డీజీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఏసీపీ సాంబయ్య సిబ్బందితో దాడులు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా డాక్యుమెంట్ ఛానల్ ఫీజు కంటే అధికంగా డాక్యుమెంట్ రైటర్స్ వసూలు చేస్తున్నారని ఫిర్యాదుతో దాడులు నిర్వహించమని అన్నారు. డాక్యుమెంట్ రైటర్స్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్యాలయంలోకి అనుమతి లేనిదే రాకూడదు,కానీ డాక్యుమెంట్ రైటర్స్ రిజిస్ట్రేషన్ చేసుకునే వారి దగ్గర నుండి అక్రమంగా వసూలు చేస్తున్నారని సోదా చేయగా 96, 870 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్న మన్నారు. గత సంవత్సరం డాక్యుమెంట్ల అప్పగించలేదని తనిఖీ ద్వారా తేలిందని అన్నారు. డాక్యుమెంట్ తీసుకొని రిజిస్టార్ లో డాక్యుమెంట్ పేరు నమోదు చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అక్రమాలకు పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులపై కేసు నమోదు చేసి రిపోర్ట్ తయారుచేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నందు అక్రమంగా వసూలు చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీ లో ఎస్సై. ఎస్ రాజు, ఎస్ ఐ ఎల్ .రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీఎన్‌కెఎస్ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కు వినతి



*జనగామ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త*

జనగామ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు (బీఎన్‌కెఎస్)ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రధానంగా 2017 సంవత్సరం నుండి ఇప్పటివరకు సుమారు 300పైగా భవన నిర్మాణ కార్మికులకు అందవలసిన సహాయం రాకపోవడంతో లబ్ధిదారుల లిస్టుతో సహా రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ డాక్టర్ గంగాధర్‌ను కలిసి మెమోరాండం ద్వారా వివరించారు. జనగామ జిల్లా ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు, జనగామ మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, భవన నిర్మాణ సంఘాల జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, పాతూరు సుగుణమ్మ ఆది సాయన్నలు, బృందం గంగాధర్‌కు మెమోరాండం అందించారు. అదేవిధంగా జనగామ జిల్లాలో మాండేట్ ఫారంల లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించి లబ్ధిదారులకు డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవడానికి ఆదేశాలు జారీ చేసినందుకు గంగాధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లాలో 2024 ఆగస్టు నెల నుండి కొత్తగా కార్డు రావడానికి టెక్నికల్ ఇబ్బంది పేరుతో నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు రాలేకపోతున్నాయని, అలాగే కొన్ని ఫైల్స్ అనేక సమస్యల పేరుతో పెండింగ్లో ఉంటున్నాయని దీనివలన భవన నిర్మాణ కార్మికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలు కూడా జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని కోరినట్లు రాజారెడ్డి తెలిపారు. జిల్లాలో భవన నిర్మాణ కార్మిక ఎదుర్కొంటున్న సమస్యలను గత 15సంవత్సరాలుగా ఎన్నోసేవలు అందించిన ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్ జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై గంగాధర్‌కు వివరించినట్లు తెలిపారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం



*నర్మెట, జూన్ 26 ప్రభాతవార్త :*

సనాతన ధర్మాన్ని కాపాడుకునే దిశలో ప్రతీహిందువు అడుగులు వేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా సహకార దర్శి చిలువేరు హర్షవర్ధన్ అన్నారు. నర్మెట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో గురువారం నిర్వహించిన సమావేశానికి హాజరైన ఆయన బజరంగ్‌దళ్ మండలకమిటీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా పులి నవీన్ కో-కన్వీనర్‌గా ప్రజ్ఞాపురం శ్రీకాంత్, సభ్యులుగా బండి రాకేష్, పొలిబాను మహేష్, జశ్వంత్, సాయిరాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూత్వాన్ని కాపాడుతూ సనాతన ధర్మ సంరక్షణ కోసం పరిరక్షణ కోసం ధార్మిక సేవలు దేవాలయాల పరిరక్షణ, గో సంరక్షణ, హిందూ సమాజ చైతన్యంకోసం ప్రతి యువకుడు పాటుపడాలని, మాతృదేశ పరిరక్షణ కోసం వీహెచ్పీ బజరంగ్దళ్ కట్టుబడి ఉన్నాయని అన్నారు. హిందూత్వ పరిరక్షణలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రతీఒక్కరిని జాగృతం చేయాలని ఆయన కోరారు.

## బీసీ వృత్తి కళాకారులను ప్రోత్సహించాలి

*జనగామ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :*

బీసీ వృత్తి కళాకారులను ప్రోత్సహించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బీసీ వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన అమ్మక మహోత్సవంను ఈనెల 25వ తేదీ నుండి హైదరాబాద్ జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఐమాక్స్ సమీపంలోని ఓపెన్ గ్రౌండ్లో ప్రారంభమైనట్లు తెలిపారు. జూన్ 29వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని ఈ ప్రదర్శనలో కుమ్మరి, కమ్మరి, చేనేత, గీత కార్మిక, మేదరి, వడ్రంగి, పూసల తదితర వృత్తులకు చెందిన ఉత్పత్తులు ప్రదర్శించబడి విక్రయించబడుతున్నాయని, తెలియజేస్తూ వృత్తి ఆధారిత చేతివృత్తులకు ప్రోత్సాహం కల్పించడం, కళాకారులకు మార్కెట్ లభ్యత చేకూర్చడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జనగామ జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని బీసీ వృత్తి కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు.

## నూతన టెక్నాలజీలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

*నర్మెట, జూన్ 26 ప్రభాతవార్త :*



ఏఐతో విద్యార్థులకు మేలు జరుగుతుందని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య అన్నారు. ఆదిశగా విద్యార్థులు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన తెలిపారు. మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన విద్యార్థి అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో పలుమార్పులు చేస్తుందని ఆ దిశగా అడుగులు వేయాలని, తదనంగా ఉపాధ్యాయులు బోధన చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం నీలం వేణు, పిఎస్ హెచ్ఎం కొల్లూరు లక్ష్మీ, ఉపాధ్యాయులు పవన్‌కుమార్, రాజ సులోచన, బైరవని దయాకర్ శౌరీ తదితరులు పాల్గొన్నారు.

## వర్షపునీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

*బచ్చన్నపేట, జూన్ 26 ప్రభాతవార్త :*



వర్షపునీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీకి అధికారి స్వరూపరాణి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతీమండల కేంద్రంలో వర్షపు నీటి సంరక్షణ గుంతలు ఏర్పాటు చేయుటకు అనగా తక్కువ ఖర్చులో వర్షపునీటి సంరక్షణ ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ గృహాలు ఎత్తు నుండి వంపుకు వెళ్లే వర్షపు నీటిని గుంతలోకి మళ్లించే స్థలం గుర్తించి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయుటకు జిల్లా పంచాయతీ అధికారి స్వరూపా రాణి డివిజనల్ పంచాయతీ అధికారి, మండల ఎంపీడీవో మల్లికార్జున్, గ్రామంలో కొన్ని స్థలాలను సందర్శించి పరిశీలించారు.

# గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలించాలి

*రఘునాథపల్లి, జూన్ 26 ప్రభాతవార్త :*



సమాజంలో గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలించాలని ఎస్ఐ నరేష్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయిపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మాదకద్రవ్యాల వల్ల ఏర్పడే అనార్థాలు, దుష్ప్రభావాల గురించి తోటి స్నేహితులకు పిల్లలకు దీనిపై జాగృతం చేయాలని, విద్యార్థులు మంచి లక్షణాలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, కష్టపడి చదువుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ప్రొబేషనరీ ఎస్ఐ సోనీ, ఏఎస్ఐ కట్టమల్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## అనుమతులు లేని కళాశాలలపై డీఐఈవోకు ఫిర్యాదు

*జనగామ కల్చరల్, జూన్ 26 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలో అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న రెండు కళాశాలలపై డీఐఈవోకు ఫిర్యాదు చేశారు. గురువారం టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్నుకార్తిక్, జిల్లా కార్యదర్శి తుంగ కౌశిక్, కేయూ జెఏసీ ఆసర్ల సుభాష్, సురేష్, ఉదయ్‌లు జనగామ జిల్లాకేంద్రంలోని సవిజ్ఞ ఒకేషనల్ జూనియర్ కాలేజ్, ప్రజ్ఞ జూనియర్ కాలేజ్ ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల నుంచి అడ్మిషన్లు స్వీకరిస్తున్నాయని, ఈ కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు వారి వార్షిక విద్యాసంవత్సరాన్ని కోల్పోయే అవకాశం ఉందన్నారు. దొంగదారిలో అడ్మిషన్లు తీసుకుంటున్న ఈ రెండు కళాశాలలోపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు.

## కమీషనర్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన రాధాకృష్ణ

*జనగామ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ కమిషనర్‌గా రాధాకృష్ణ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాలను గురువారం జనగామ జిల్లా కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందజేశారు.

## విద్యార్థుల ప్రదర్శన, ప్రతిజ్ఞ



*పాలకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో యాంటీ డ్రగ్ వారోత్సవాలలో భాగంగా వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పాఠశాలల విద్యార్థులతో గురువారం ప్రదర్శనతోపాటు పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు. సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సైలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి విద్యార్థులకు యాంటీ డ్రగ్స్‌వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ గురించి తెలిసినా, సరఫరా చేసినా, అమ్మినట్లు తెలిసిన సమాచారాన్ని 1908 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఎంఈఓ నరసయ్య పాల్గొన్నారు.

## తడిపొడి చెత్తను ఎరువుగా మార్చాలి

*నర్మెట, జూన్ 26 ప్రభాతవార్త :*



పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదని, తడి పొడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చి పంచాయతీలు ఆదాయాన్ని పొందాలని ఎస్ఎస్‌జి డిసిపి కృష్ణ ఎస్బిఎండిసి రామగుండం కరుణాకర్ అన్నారు. నర్మెట మండలంలోని బొమ్మకూరు, రాళ్లబాయితండాలో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లు సీసీరోడ్లు, ఇంకుడు గుంతలను తదితర అభివృద్ధి పనులను గురువారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యదర్శి మరికాకుల సుజాతకు పలు సూచనలు చేశారు. భూగర్భ జలాల పెరుగుదలకు చర్యలు చేపట్టాలని వృక్ష సంపాదన పెంచాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు అలవాటైతే బంగారు భవిష్యత్ నాశనం

**-మహేశ్వరం జడ్పీఎస్ఎస్**

**హెచ్ఎం స్వరూప**

*నర్సంపేట, జూన్ 26, (ప్రభాతవార్త)*

యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడితే బంగారు భవిష్యత్తో పాటు దేశ భవిష్యత్



నాశనమవుతుందని హెచ్ఎం స్వరూప అన్నారు. మండలంలోని మహేశ్వరం గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ సరదా కోసం మాదకద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని, ఇలాంటి సరదాలు వద్దని సూచించారు. మాదకద్రవ్యాలు సేవించినా, కలిగి ఉన్నా చట్ట ప్రకారం నేరం అని విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి జీవితకాలం సుఃఖసంతోషాలతో ఆనందంగా గడుపుతున్నారు. చెడు వ్యసనాలకు బానిసలై చదవకుండా సంతోషంగా ఉన్నామని ఊహించుకుంటే జీవితమవంతా కష్టాలు క్రమతో గడపాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**-వాకర్స్ అసోసియేషన్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో.....**

పట్టణంలోని మినీస్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ సహకారంతో ఆరోగ్యమిత్ర



స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల మత్తుపదార్థాల వ్యతిరేక దినోత్సవమును పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మన ప్రేమి అవార్డు గ్రహీత గోకరామస్వామితో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.అశోక్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసైల భౌతికంగా, మానసికంగా క్షీణించి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మినీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లూరు శ్రీనివాస్, గోక వినోద, బెజ్జంకి ప్రభాకర్, ఆడెపు సదానందం, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డా.ఆడెపు రాజేంద్రప్రసాద్, ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట(ప్రతిజ్ఞ)లో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన కళాశాల విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ యువత మత్తుకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని,చెడు అలవాట్ల వల్ల శారీరకంగా,మానసికంగా దెబ్బతింటున్నారని ,సరఫరాదారులు పాఠశాలలు,కళాశాలలు మరియు విశ్వవిద్యాలయలను టార్గెట్ చేస్తూ డ్రగ్స్ సరఫరా చేయడంతో ముఖ్యంగా విద్యార్థులు, యువత వీటి బారిన అధికంగా పడుతున్నారని కావున తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపడానికి తగిన



చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంటి డ్రగ్స్ సభ్యులు డా.రాజీరు, డాక్టర్ సంధ్య, వైస్ ప్రిన్సిపల్ బైరి సత్యనారాయణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, ఎస్ కమలాకర్, డా.సోమయ్య, డా.గాయత్రి, ఎస్.రజిత, ఆర్ రుద్రాణి, భద్రు, గణేష్, రమేష్, గ్లోరి, మాధవి, నిజాం, లక్ష్మి, పాల్గొన్నారు.

**-నెక్కొండలో....**

డ్రగ్స్ పై అవర్నెస్ కార్యక్రమంలో భాగంగా నెక్కొండలో ఎక్సైజ్ సీఐ, నరేష్‌రెడ్డి, నెక్కొండ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్‌లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఎంతో ప్రమాదకరమని వాటి భారిన పడితే తమ అమూల్యమైన జీవితాలు చిన్నబిన్నం కావడంతో పాటు వాటి ప్రభావం కుటుంబాలపై పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, జూన్ 26, (ప్రభాతవార్త)*



నూతనంగా తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని గురువారం సచివాలయంలో నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి,ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## వాటర్ షవర్‌లను ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు



*నెక్కొండ, జూన్ 26, (ప్రభాతవార్త)*

నెక్కొండ మండల కేంద్రంలో చెరువు దగ్గర వైకుంఠ ధామం దగ్గర ప్రజల సౌకర్యార్థం(అంత్యక్రియల అనంతరం) సాన్నాలు చేయుట కొరకు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి తండ్రి సొంటిరెడ్డి ప్రతాప్ రెడ్డి స్మారకార్థం వాటర్ షవర్‌లను రంజిత్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటీ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కెవి సుబ్బారెడ్డి, సాయికృష్ణ, చల్ల పాపిరెడ్డి, పోలిశెట్టి భాను, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లొడియా తిరుమల్, ఆవుల శ్రీనివాస్, ఇదునూరి ప్రభాకర్, ఈదునూరి దిలీప్, కక్కెర్ల నాగయ్య, భూర్గు నరేష్, మోటం కిట్టు రామారావు, రాము, ముద్రబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరి జైలు శిక్ష

*నెక్కొండ, జూన్ 26, (ప్రభాతవార్త)*



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కేసులో ఒకరికి జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఏప్రిల్ 6న నెక్కొండ బ్రిడ్జి సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో పత్తిపాక మనోజ్‌కుమార్(30) అనే వ్యక్తి మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడగా అతనిని గురువారం నర్సంపేట స్పెషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ కే.లక్ష్మీనారాయణ ముందు హాజరు పరుచగా 5 రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడుపాలని లేనిచో చట్టరిత్య కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*దుగ్గొండి, జూన్ 26, (ప్రభాతవార్త)*



సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. మన ఇంటి చుట్టు పగిలిన పెంకులు, సీసలు, కొబ్బరిచిప్పలు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. వేడివదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టి స్వప్న, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి

*దుగ్గొండి,జూన్ 26, (ప్రభాతవార్త)*

గ్రామాల్లో ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ట్రేడ్ లైసెన్సులు, సెల్‌టవర్‌లు, ఇంటి పన్నులు, నల్లా పన్నులు వందశాతం పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయతీలో రికార్డులు పూర్తి స్థాయిలో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు నూనె నవీన్, ప్రవీణ్‌కుమార్, శశిధర్, పైనాల రాజు, ఎస్‌కె యాస్మిన్, స్రవంతి, కావ్య, వాణి, దేవేందర్, పులి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలి

*నర్సంపేట, జూన్ 26, (ప్రభాతవార్త)*

పట్టణంలోని ఒకటో వార్డులో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి లక్కర్స్ రమేష్ వివరించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని ఒకటో వార్డులో ప్రజలు వర్షాకాలంలో సైడు కాలువలు రోడ్ల సమస్యలను మున్సిపాలిటీ నిధుల నుంచి విడుదల చేసి కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నర్సంపేట మున్సిపాలిటీ కమీషనర్ భాస్కర్‌కి ఒకటో వార్డు ఇంచార్జి లక్కర్సు రమేష్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్, న్యాయవాది కందికట్ల వీరేష్, గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలనీలో రోడ్లు సైడు కాలువలు, నిర్మాణం చేయడంలో విఫలం కావడం మూలంగా కాలనీలో మురుగు నీరు రోడ్ల మీద ప్రవహిస్తుందని ఈ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. దీనిపై స్పందించిన కమీషనర్ మున్సిపాలిటీ నిధులను కేటాయించి వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.



# జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**నాలుగు కోడ్ లు వద్దు, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి**

**కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేయాలి**



*భూపాలపల్లి, జూన్ 26, ప్రభాతవార్త*

జూలై 9న జరిగే దేశవ్యాప్త ఒక్క రోజు టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పిలుపునిచ్చారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె పై ఏఐటిసి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర, అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ.. బ్రిటిష్ కాలం నుండి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఈ నాలుగు కోడులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ జూలై 9న బి ఎం ఎస్ తప్ప అన్ని కార్మిక సంఘాలు ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ భూపాలపల్లి ప్రాంతంలో ఉన్న అన్ని గనులు, డిపార్ట్మెంటులలో సమ్మెకు మద్దతు తెలిపాలని, పెద్ద ఎత్తున కార్మికులంతా ఈ టోకెన్ సమ్మెలో పాల్గొని దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సింగరేణిలో 2009లో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం ఉన్న సమయంలో అగ్రిమెంట్ ప్రకారం మెడికల్ అన్ ఫీట్ అయిన కార్మికులకు సర్ఫేస్ లో సూటబుల్ జాబు ఇవ్వాలని తీర్మానించడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలుగా టీబీజీకేఎస్ స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించలేదని, ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలవడంతో అనేక సమస్యలను స్ట్రక్చర్ మీటింగుల్లో యాజమాన్యానికి తెలపడం జరిగిందని, అన్ని అంగీకరించినప్పటికీ ఇంకా సర్క్యులర్ జారి కాలేదని వెంటనే స్ట్రక్చర్ మీటింగ్లో జరిగిన హామీలకు సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి చనిపోతే కార్మికుని కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేయడం జరిగిందన్నారు. అందుకు అన్ని బ్యాంకులలో కోటి రూపాయల ఇన్సూరెన్స్ పాలసీని తీసుకొచ్చి కోటి రూపాయలు ఇచ్చే విధంగా యాజమాన్యం చేసిందన్నారు. అట్లాగే సహజంగా చనిపోతే కంపెనీ నుండి పది లక్షలు కార్మికుల నుండి పది లక్షలు మొత్తంగా సాధారణ మరణానికి కూడా 20 లక్షలు ఇచ్చే విధంగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అట్లాగే లాభాల వాటా జూన్, జూలై వరకు ఇచ్చే ఆనవాయితీ ఉండేది దాన్ని బి ఆర్ ఎస్ ప్రభుత్వం దసరా అక్టోబర్ లో ఇవ్వడానికి నిర్ణయించిందని, జూన్ జూలైలో కార్మికులకు లాభాల వాటా ప్రకటన చేసి గతంలో 33 శాతం లాభాల వాటా ఇచ్చేదని ఈసారి 35 శాంతం ఇవ్వడం కోసం ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. కార్మికుల సొంతింటి కల పథకం అమలు చేయాలని రెండు గుంటల భూమితో పాటు లోన్ సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందన్నారు. కోల్ ఇండియా మాదిరిగానే పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని కోరారు. గతం కంటే టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాజకీయ జోక్యం సింగరేణిలో ఎక్కువైందని, సింగరేణి అధికారుల స్వార్థం కోసం రాజకీయ జోక్యాన్ని ఎక్కువ చేస్తున్నారని అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కంటే ఎక్కువ రాజకీయ జోక్యం చేసుకుంటుందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే తరహాలో వ్యవహరిస్తే టిఆర్ఎస్ కు పట్టిన గతి పడుతుందని ఈ సందర్భంగా సీతారామయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు ఎల్లయ్య, వీరభద్రం, వైవి రావు, ముష్కి సమ్మయ్య, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టు కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమోళి, మల్లికార్జున్, నాగేంద్రబాబు, సప్ప కృష్ణమూర్తి, రాజు, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక,రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

*భూపాలపల్లి, జూన్ 26, ప్రభాతవార్త*



సేవాలాల్ సేన జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన జాతి కోల్పోతున్న సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షి స్తూ రాజ్యాంగం లో గిరిజనులకు కల్పించిన హక్కులు మరియు బహుజన వర్గాల అభివృద్ధికై సమానత్వం సమన్యాయం అనే నినాదంతో రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన ఉద్యమాలు చేస్తున్నదని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలను పోరాడి సాధించిన రిజర్వేషన్లు ప్రభుత్వ పాలకులు యుహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ అన్ని రంగాలలో తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని స్పష్టమవుతున్నదని అన్నారు. ఇప్పటికైనా బంజారా సమాజం మేల్కొని జీవో నెం 3 విషయంలో ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు. జీవో నెం 3 కోల్పోవడం వల్ల ఎంతో మంది గిరిజన విద్యార్థులు చదువుకొని నిరుద్యోగులుగా ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా ఎన్నో సమస్యలు బంజారా జాతి ఎదుర్కొంటుంది. జూన్ 28 29 తేదీలలో డాన్ బాస్కో హాల్ ప్రగతి నగర్ రామంతపూర్ హైదరాబాద్ యందు జరుగు సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులలో ఎంతోమంది నికార్సైన సేవాలాల్ సేన సైనికులను తయారు చేసి ఈ రాష్ట్రంలో బంజారాలకు జరుగుతున్న అన్యాయాలపై బలంగా ఉద్యమించడానికి సేవాలాల్ సేన సైనికులు శిక్షణ తీసుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన టౌన్ అధ్యక్షుడు నరేష్ నాయక్, రాష్ట్ర నాయకుడు రాజు నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు నవీన్ నాయక్, సురేష్ నాయక్, మహేష్ నాయక్, రాజు నాయక్

## భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇండ్లు మంజూరు చేయాలి

*భూపాలపల్లి, జూన్ 26, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ గుడిసె వాసులందరికీ పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించుకోవడానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్ కుమార్, జిల్లాసమితి సభ్యులు వేముల శ్రీకాంత్ లతో కలిసి వెంకట్రాములు భగత్ సింగ్ కాలనీలో నిరు పేదల గుడిసెలను పరిశీలించారు. గుడిసె వాసుల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఇల్లు లేని వ్యవసాయ కూలీలు, అసంఘటితరంగకార్మికులు, రెక్కాడితే కానీ డొక్కాడని శ్రమజీవులైననిరుపేదలుభూపాలపల్లి లో ప్రభుత్వ భూమిలో ఎన్నో వ్యయ, ప్రయాసాలకోర్చి గుడిసెలు వేసుకుని గతమూడేళ్లుగా నివాసం ఉంటున్నారని ,ఎండలకు వానలకు చలికి క్రిమి కీటకాలుఅన్నింటిని తట్టుకొని పిల్లాపాపలతో జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. కూలీ నాలి పనులు చేసుకుంటూ జీవించే ఆ పేదల బాధలు వర్ణనాతీతమన్నారు. సరైన రోడ్లు మంచినీటి వసతి స్ట్రీట్ లైట్స్ మొదలైన కనీస వసతులకు సైతం వారు నోచుకోకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఎన్నికల ముందు పేదల కు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గుడిసె వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారని కాలయాపన చేయకుండ పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, కాలనీలో కనీస మోలిక సదుపాయాలు కలిగించాలని డిమాండ్ చేశారు. గుడిసె వాసులు తసమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధంగాఉండాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు. గుడిసెవాసులకు వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందన్నారు.







## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

*చిట్యాల, జూన్ 26 ప్రభాతవార్త:*



మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గురువారం పరామర్శించారు. నవాబుపేట గ్రామానికి చెందిన అల్లం ఐలయ్య, మండల కేంద్రానికి చెందిన కటుకూరి మదనమ్మ,, రోడ్డు ప్రమాదం ప్రమాదంలో మృతి చెందిన కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల కుమారస్వామి, ఎండి హకీం పాషా, అదేవిధంగా తిరుమలాపురం గ్రామానికి చెందిన కంచర్ల పోషాలు మృతిచెందగా అతని అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, యూత్ ప్రెసిడెంట్ తౌటమ్ నవీన్, ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్ గౌడ్, రవీందర్ రావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ దామెర రాజు, నాయకులు ఎలేటి రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు సాదరాజు, నరేష్, దానవీన రమేష్, ఓదేలు, రవీందర్, కంచర్ల కుమారస్వామి, రజిని, అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబా న్ని పరామర్శించిన యూత్ అధ్యక్షుడు

*చిట్యాల, జూన్ 26 ప్రభాతవార్త:*



మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంచర్ల రాంబాబు తండ్రి కంచర్ల పూశాలు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అల్ల కొండ కుమార్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి అర్బన్ కమిటీలో నియామకం

*భూపాలపల్లి, జూన్ 26, ప్రభాతవార్త*





భూపాలపల్లి అర్బన్ బిజెపి అధ్యక్షులు గీస సంపత్ భూపాలపల్లి అర్బన్ ప్రధాన కార్యదర్శిలుగా కరివేద మనోహర్ రెడ్డి, జోరు కృష్ణ, శీలం రాజును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా కరివేద మనోహర్ రెడ్డి, జోరు కృష్ణ, శీలం రాజు మాట్లాడుతూ మా పై నమ్మకంతో అర్బన్ ప్రధాన కార్యదర్శిలుగా బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీ అభివృద్ధి కి మా వంతు కృషి చేస్తామని వారు అన్నారు. మా ఎన్నికకు సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిధ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగదీశ్వర్, జిల్లా నాయకులు దొంగల రాజేందర్, బట్టు రవి, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని అన్నారు.

# బయ్యారం మండలానికి గోదావరి జలాలను అందించాలి

**పంట కాలువలు శాశ్వత నిర్మాణం చేపట్టాలి**

**వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా**

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 26*

బయ్యారం మండలానికి గోదావరి జలాలను అందించాలని,పంట కాలువలకు శాశ్వత నిర్మాణం చేపట్టాలని వామపక్ష పార్టీలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతు 13వ శతాబ్దంలో కాకతీయులచే నిర్మించబడిన బయ్యారం పెద్ద చెరువు బయ్యారం గార్ల మండలాలలో ప్రత్యక్షంగా,పరోక్షంగా 25 వేల ఎకరాలను సాగు అందిస్తున్న బయ్యారం చెరువుపై పాలకులు నిరక్ష ్యంగా




వ్యవహరిస్తున్నారని విమర్శించారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా మండలంలోని ఏజెన్సీ మైదానం గ్రామాలు అన్నిటికి సాగునీటి సౌకర్యం లభిస్తుంది బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా చేసి దీని నుండి తులారం ప్రాజెక్టుకు నిరంధించడం ద్వారా మైదాన గ్రామాలన్నిటికీ భూములు సస్యశ్యామలమవుతాయి.బయ్యారం చెరువు అలిగేరు నీటిని కూడా ముస్నేరు ప్రాజెక్టు ద్వారా పాలేరు తీసుకుపోవడానికి 162 కోట్లు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనుమతులు మంజూరు చేసుకున్నారు.కానీ, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు ఇవ్వటానికి ప్రాజెక్ట్ కు ఫారెస్ట్ అధికారుల నుండి సమస్యలు ఉన్నాయని సాకులు చెబుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులకు మన చెరువు నీళ్లనైనా మున్నేరు నుండి నాలుగు కోట్లు ఖర్చుపెట్టి బయ్యారం గార్ల చెరువులకు ఇవ్వటానికి చేతులు రావటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే చెరువు కాలువల మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన తీవ్రతను చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు అంగిరేకుల నాగేశ్వరావు,రామగిరి బిక్షం,సారక శ్రీనివాస్, తుడుం విరభద్రం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక

**తహాశీల్దార్ నాగరాజు**

*బయ్యారం,ప్రభాత వార్త, జూన్ 26.*



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక రవాణా చేసుకొనుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని బయ్యారం తహాశీల్దార్ నాగరాజు గురువారం తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన వారికి చిన్న గూడూరు మండలం నుంచి ఇసుక తెచ్చుకొనుటకు అనుమతులు మంజూరు చేస్తామని,మండలంలోని కార్యదర్శులు అందరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారుల యొక్క పేర్లతో,ఏఈ హౌసింగ్ యొక్క సంతకంతో, ట్రాక్టర్ నెంబర్లతో తాహాశీల్దార్ బయ్యారం ఆఫీస్ కి లెటర్ ఇచ్చిన ఎడల,వారికి చిన్న గూడూరు మండలం నుంచి ఇసుక తోలుకొనుటకు కూపన్ల కొరకు తాహాశీల్దార్ చిన్నగూడూరు వారికి లెటర్ ఇవ్వడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శులు అందరూ లబ్ధిదారులకు తెలియజేసి ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొనుటకు అందరికీ అవగాహన కల్పించాలని,ట్రాక్టర్ కిరాయి,ఇసుక లోడింగ్ ఖర్చులు లబ్ధిదారుడే చెల్లించాలని తహాశీల్దార్ తెలిపారు.

## అర్హులందరికి ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

*గార్ల, జూన్26 ప్రభాతవార్త:*



ఇండ్లులేని అర్హులైన నిరుపేదలందరికి ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చాలని ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గంగావత్ అశోక్‌నాయక్ డిమాండ్ చేశారు. ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ ఆదేశాల మేరకు అర్హులందరికి ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గురువారం చిన్నకిష్టాపురం గ్రామపంచాయతి కార్యదర్శికి యువజన నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు భారిన పడకుండా గ్రామపంచాయతీ ఆద్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కోసం బ్లీచింగ్ చేయాలని, సైడ్‌డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టాలని, వీధిదీపాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి యువజన నాయకులు బోడ రమేష్, ఇస్లావత్ మోతిలాల్, బాణోత్ చిట్టిబాబు, భూక్య శంకర్, బాణోత్ సునీల్, మాళోత్ వర్మ, వినోద్, భూక్య రవీందర్, ఉదయ్, కిరణ్, తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి జరిగితే సహించేది లేదు

**త్వరలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్**

*మహబూబాబాద్ బ్యూరో జూన్ 26. ప్రభాత వార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఎటువంటి అవినీతి పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని దీనికోసం స్వయంగా నాకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని దీనికోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు మెహబూబా శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో భారీ అవినీతి జరిగిందని అలా జరగకుండానే ప్రతి పేదవారికి నిజమైన లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం కృతనిచ్చేయంతో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఎవరు అవినీతికి పాల్పడిన సహించేది లేదని వారిపై క్రిమినల్ కేసులు పెట్టడానికి వెనుకకు పోమని హెచ్చరించారు. అదేవిధంగా మహబూబాబాద్ మున్సిపాలిటీకి 50 కోట్లు కేసముద్రం మున్సిపాలిటీకి 100 కోట్లు నిధులు మంజూరు జరిగాయని వారికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గౌరవ ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గారితో శంకుస్థాపనలు ఏర్పాటు చేసుకుంటామని అదే విధంగా కేసముద్రం మున్సిపాలిటీలో అండర్ బ్రిడ్జ్ రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ కార్యక్రమాల్ని శంకుస్థాపన చేసుకుంటామని తెలిపారు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేశాక విద్యుత్ సమస్యలను తీర్చుకోవడానికి 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు. నా పేరు చెప్పి దందా చేస్తే కఠిన చర్యలు... తన పేరు చెప్పి కొంతమంది దళారులు దందా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిసిందని ఎవరు అలా ప్రయత్నం చేసిన వారిపై చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు ఎవరైనా అలా పాల్పడితే తనకు వెంటనే టోల్ ఫ్రీ ద్వారా ఫిర్యాదు చేయండి అని సూచించారు. ప్రజలు విశ్వసించి ఒక్క రూపాయి తీసుకోకుండా తనను ఎమ్మెల్యేగా ఓట్లు వేసి గెలిపించినందుకు వారికి ఋణం తీర్చుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి. జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్, ఎండి ముస్తఫా. నాయుడు. లక్ష్మీ ్మనారాయణ. లాకావత్ పద్మ. దేవి. లక్ష్మి ్మ. మల్లయ్య.పోతురాజు నారాయణ తదితరులు పాల్గొన్నారు






## బ్రాహ్మణపల్లి పాఠశాలను సందర్శించిన ఆర్ జె డి సత్యనారాయణ రెడ్డి

*మహబూబాబాద్ ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి డీఈవో రవీందర్ రెడ్డి సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన అమలుతీరును పరిశీలించారు. పాఠశాలలో బేస్ లైన్ పరీక్షలు నిర్వహిస్తుండగా ఇంగ్లీషు, గణితంలో విద్యార్థులను పరీక్షి ంచి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా చక్కని గార్డెనింగ్ తో ఆహ్లాదకరంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు తీసుకుంటున్న కార్యక్రమాలను, ఉపాధ్యాయులు పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రునాయక్ ఉపాధ్యాయులు పాలకుర్తి మోనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, బొమ్మర కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్ పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్న హైకోర్టు కీలక తీర్పు పట్ల హర్షం

**బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్**

*బయ్యారం, ప్రభాత వార్త, జూన్ 26*



స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30 వ తేదీ లోపున నిర్వహించాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని,రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు కీలక తీర్పును ఇవ్వడం పట్ల బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.సుమారు 18 మాసాల నుండి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో ఇటు కేంద్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా రాక, గ్రామపంచాయతీ అభివృద్ధికీ రాష్ట్ర ప్రభుత్వ నిధులు సరిపోక,పాలక వర్గాలు లేక గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక వసతులు కరువై,గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కోర్టు తీర్పు గౌరవించి త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బయ్యారం బీజేపీ పార్టీ తరపున తుమ్మల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభం

*బయ్యారం, ప్రభాత వార్త, జూన్ 26.*

2025 26 విద్యా సంవత్సరంలో బడి మానేసిన వారికి అదే విధంగా 10వ తరగతిలో డ్రాప్ అవుట్ అయినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మరొక సువర్ణ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.ఇందులో భాగంగా ఎవరైతే బాడీ మానేసిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నారో వారందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదివి ఉత్తీర్ణులు కావడానికి మంచి సువర్ణ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పకుండా బయ్యారం మండల,ఇతర ప్రాంతాలలో నుండి మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ కో ఆర్డినేటర్ కె.బిక్షం గౌడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారం వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలి

## డిఎస్పి కృష్ణ కిషోర్

తొర్రూరు జూన్ 26 ప్రభాతవార్త



మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు. ప్రపంచ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ల ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ నివారణ పై విద్యార్థులతో డిఎస్పి ప్రతిజ్ఞ చేయించారు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. యువత మత్తు పదార్థాలు పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. వీటి వినియోగం వల్ల ఉజ్వల భవిష్య త్ చిన్నాభిన్నం కావడంతో పాటు సమాజంలో అభాసుపాలు అవుతారన్నారు. అలాగే మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుపదార్థాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100, 1908 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షులు దొనికెన కుమారస్వామి, సిఐ గణేష్, ఎస్సైలు ఉపేందర్, రాంజీ నాయక్, రమేష్, క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు రూ.10 వేల విరాళం

తొర్రూరు జూన్ 26 ప్రభాత వార్త



తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు తొర్రూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, నాన్న,పెదనాన్న ఫౌండేషన్ చైర్మన్ ధరావత్ రాజేష్ నాయక్ రూ.10 వేలు విరాళాన్ని గురువారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. పాఠశాలలో విద్యార్థులందరికీ టై, బెల్టులను అందిస్తానని రాజేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రాజేష్ నాయక్ పాఠశాలకు 10 వేల నగదు అందించడం అభినందనీయమన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు బహూకరించిన దాత

పర్వతగిరి, జూన్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదివే 300 మంది విద్యార్థిని విద్యార్థులకు ఇదే పాఠశాలలో చదుకొని ఉన్నత స్థితికి ఎదిగిన పర్వతగిరి గ్రామానికి చెందిన జూలపల్లి సంపత్‌రావు, వారి కూతురు కీ.శే.నీలిమ జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజనం తినుటకు గాను స్టీల్ ప్లేట్లను, రాగిజావ త్రాగడానికి స్టీలు గ్లాసులను ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబుకి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదివినందుకు నేను ఎంతో గర్వపడుతున్నాని మీలో ఎవరైనా డాక్టర్ లాంటి ఉన్నత చదువులు చదువుకోవడానికి సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

భూపాలపల్లి, జూన్ 26, ప్రభాతవార్త

సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గురువారం భూపాలపల్లి జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన భోదిసత్వా , ప్రపంచ మేధావి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ముఖ్య అతిధి గా పాల్గొని ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వర రావుతో కలిసి ఆవిష్కరించిన భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ, స్వతంత్ర భారతదేశ ప్రగతికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిశా నిర్దేశం చేసిందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వల్లే ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛా, సమానత్వం, సమాన అవకాశాలు లభించాయన్నారు. కార్మికులకు, మహిళలకు హక్కులను కల్పించిన ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలోనే ప్రభావశీల వ్యక్తుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడు అని కొనియాడారు. అంబేద్కర్ చెప్పినట్లుగానే విద్య ద్వారానే అవకాశాలను దక్కించు కోగలుగుతామని, ప్రతీ ఒక్కరు చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అనంతరంఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వర రావు మాట్లాడుతూ, 141 కోట్ల ప్రజానీకానికి ఆరాధ్య ధైవం అంబేద్కర్ అని ఓటు హక్కు, చదువు, రిజర్వేషన్ అన్నింటికీ మూలధారం అంబేద్కర్ అని తెలిపారు. భారత దేశ రాజ్యాంగం అనేది ప్రపంచంలోలోనే ప్రసిద్ధి గాంచినది అని , చాలా శక్తి వంతమైనది అని అన్ని రాజకీయ ప్రభుత్వాలు రావొచ్చు లేదా పోవొచ్చు కానీ ప్రభుత్వాలు చేసే పనులు రాజ్యాంగం పరిధిలో ఉండాలి. అణగారిన వర్గాల , బలహీనవర్గాలు చదువుకోవడం అంబేద్కర్ తోనే సాధ్యం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏజీఎం జోతి, ఏరియా ఇంజనీర్ ఎర్రన్న, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, పర్సనల్ మేనేజర్ మారుతి, ఐటీ మేనేజర్ రజిని, పర్చేస్ అధికారి ప్రదీప్, బిసి లైసన్ ఆఫీసర్ బాలరాజు, ఎస్సీ లైసన్ ఆఫీసర్ చంద్రశేఖర్ రావు , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎంవి రావు, బత్తుల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాయమల్లు, సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ భూపాల్ పల్లి ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి, భూపాలపల్లి ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మదుకర్ రెడ్డి, బ్రాంచి కార్యదర్శి మండల శ్రీనివాస్ ఇతర కార్మిక సంఘాల నాయకులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## భూగర్భ నీటిని పెంచేందుకు ఇంకుడు గుంతలు

నెల్లికుదురు,జూన్ 26, ప్రభాతవార్త



భూగర్భ నీటిని పెంచేందుకు ఇంకుడు గుంతలు తొడ్పడుతాయని జలశక్తి అభియాన్ ప్రోగ్రాం సెంట్రల్ టీం రేష్మ పిళ్ళై పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఆలేరు గ్రామస్టేజీ సమీపంలోని ఇంకుడు గుంతను స్దానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కేంద్రప్రభుత్వం చేపట్టిన అతి ముఖ్యమైన కార్యక్రమాల్లో భూగర్భ జలాలను పెంచడం కోసం జలశక్తి అభియాన్ ప్రోగ్రాం చేపట్టి తద్వార ఇంకుడు గుంతలకు ప్రాముఖ్యత ఇస్తూ ఇంకుడు గుంతలను తీపించి భూగర్భ జలాల పెంపుకై కృషిచేస్తుందన్నారు. ఎంపిఓ పద్మ,ఏపిఓ మాదవి,ఈసి రమేష్, పంచాయతీ కార్యదర్శి మణిదీఫ్,టిఏ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్దాలకు దూరంగా ఉండాలి



నెల్లికుదురు,జూన్ 26, ప్రభాతవార్త

యువత మత్తుపదార్దాలకు దూరంగా ఉండి,సన్మార్గంలో ముందుకు నడిసి దేశాభివృద్దిలో తమవంతు కర్తవ్యంను నెరవేర్చాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి అన్నారు. జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేఖ దినోత్సవం పురష్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్దులకు అవగాహాణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...యువత మత్తు పదార్దాలకు దూరంగా ఉండటంతో జీవితంలో ఉన్నతస్దాయికి చేరుకొవచ్చునన్నారు. మత్తు పదార్దాలకు బానిసై జీవితాలను ఆగం చేసుకొవద్దన్నారు. మత్తు పదార్దాల సమాచారంను ప్రభుత్వంనకు అందివ్వడానికి టోల్‌ప్రీ నెం 100 లేదా 14446కు సమాచారం అందివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మర్సకట్ల అనీల్, ప్రకాష్‌బాబు, కవిరాజు, శ్రీనివాస్, బాబు,సతీష్,మహేందర్,నాగేశ్వర్‌రావు,సుధాకర్,యాకన్న,వెంకటేశ్వర్లు,ం
ాముర్తి,సుభాష్,అధ్యాపకేతరులు ప్రదీఫ్,లక్ష్మన్,గౌరీ శంకర్,పోలీసులు లింగన్న,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ ముందు లబ్దిదారుల ఆందోళన

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 26



మండలంలోని రేషన్ షాపు ముందు మా బియ్యం మాకు ఇవ్వాలని నిరసన తెలిపిన ఘటన గురువారం చోటుచేసుకుంది మండలంలోని చినముప్పారం గ్రామంలోని 3114041 షాపులో సివిల్ సప్లై అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించి 18 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఆధికంగా ఉన్నట్టు గుర్తించి సీజ్ చేశారు కాగా గురువారం రోజున ఉదయం సదరు లబ్ధిదారులు రేషన్ షాప్ ముందు మా బియ్యం మాకు ఇవ్వాలని నిరసన తెలిపారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రేషన్ డీలర్ మీద నమ్మకంతో తను ఊరికి వెళ్లినా రేషన్ షాప్ లో వేలిముద్ర వేసి వెళ్లామని ఇప్పుడు ఉన్నతాధికారులు తనిఖీ చేసి బియ్యాన్ని సీజ్ చేయడంతో మా మూడు నెలల రేషన్ బియ్యం కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు నిజా నిజాలు తెలుసుకొని మా బియ్యం మాకు ఇప్పించాలని వేడుకుంటున్నారు

## తెలంగాణాలో టిడిపికి పూర్వ వైభవం

*గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రానుందని, ఆ దిశగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య అన్నారు. టిడిపి మండల కమిటీ ఏర్పాటు చేయనున్న క్రమంలో పార్టీ శ్రేణులను సమాయత్త పరచేందుకు గురువారం ఆయన గూడూరును సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. వందేళ్ల చరిత్ర కలిగిన బలమైన కాంగ్రెస్‌పార్టీని, యాభైయేళ్ల రాజకీయ చరిత్ర కలిగిన కమ్యూనిస్టులను ఓడించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టిన ఘనత టిడిపికి ఉందన్నారు. అప్పటి సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర భవిశ్యత్తును ధృష్టిలో ఉంచుకొని చేపట్టిన ఐటి విజన్‌తోనే నేడు తెలంగాణ రాష్ట్రానికి ఎక్కువ శాతం ఆర్థిక వనరులు సమకూరుతున్నాయన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలను ధృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం



చేసేందుకు మండల కమిటీల ఆవశ్యకతను గుర్తించి ప్రస్తుతం ఆ దిశగా పార్టీ నాయకత్వం ముందడుగు వేస్తున్నదన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 29న పార్టీ గూడూరు మండల కమిటీ ఎన్నిక చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఇటీవల చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడిపికి మండల వ్యాప్తంగా 600 పైచిలుకు సభ్యత్వాలు చేయడం జరిగిందని, మండల కమిటీ ఎన్నికలో పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని బండి పుల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో బీరం సాంబరెడ్డి, సింగు జానయ్య, బొల్లికొండ శ్రీనివాస్, కోటయ్య, యాకయ్య పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

*గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త*



యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడి బంగారు భవిశ్యత్తులను పాడు చేసుకోవద్దని గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, అరవింద విద్యాలయాల్లో నిర్వహించిన అవగాహన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలు, జరిగే నష్టాల గురించి ఆయన విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిరోధంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ రాజేశ్వరితో పాటు ఆయా విద్యాసంస్థల అధ్యాపక, ఉపాధ్యాయ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో వెలగని లైట్లు

*గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త*

గూడూరు ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో గురువారం రాత్రి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో బస్టాండ్ ప్రాంగణం అంధకారంలో ఉండిపోయింది. అసలే వర్షపు చినుకులకు ప్రాంగణం చిత్తడిగా మారగా రాత్రి వేళ లైట్లు కూడా వెలగకపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. లైట్లు వెలిగించేందుకు ఉపయోగించే స్విచ్‌బోర్డు బస్టాండ్ భవనంలోని ఓ షాపింగ్ షెట్టర్‌లో ఉండడంతో ఆ షాపు నిర్వాహకులు అందుబాటులో లేనపుడు తరచుగా ఈ పరిస్థితి చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో గురువారం కూడా సదరు దుకాణ నిర్వాహకులు అందుబాటులో లేక షెట్టర్ మూసి ఉండడంతో లైట్లు వెలగని పరిస్థితి ఏర్పడింది. మళ్లీ ఇలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా స్విచ్ బోర్డులను బయటనే అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ పరిస్థితి గురించి నర్సంపేట డిఎం ప్రసన్నలక్ష్మి ధృష్టికి తీసుకువెళ్లగా వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

*కేసముద్రం, జూన్ 26, ప్రభాతవార్త*

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జూలై 7న గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ, కో ఇంచార్జి అశోక్‌లు కోరారు. కేసముద్రంలో గురువారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో వారు మాట్లాడారు. ఆవిర్భావదినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా గద్దెలు నిర్మించి ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయాలన్నారు. సంఘ నాయకులనందరినీ భాగస్వాములను చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పోలేపాక ఎల్లయ్య, నాయకులు పోలెపాక నాగరాజు, మంద సాయిబాబా, జల్లే యాకాంబ్రం, కంటిపూడి అరుణ్, బిర్రు యుగంధర్, ఎం యాకయ్య, జి యాకస్వామి, కరుణాకర్, శ్రీను, ఐలేష్ పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్‌లో ప్రవేశాలు ప్రారంభం

*కేసముద్రం, జూన్ 26, ప్రభాతవార్త*



కేసముద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాలిటెక్నిక్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి టిజి పాలిసెట్ ద్వారా ప్రవేశాలు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు. తమ పాలిటెక్నిక్ కళాశాలలో సిఎస్ఇ, ఎంబాడెడ్ సిస్టమ్స్, ఎఐ మిషన్ లర్నింగ్, ఇవి టెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రవేశాల అనంతరం జూలై 18 నుండి తొలి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసే పతిరోగమన విధానాలను వ్యతిరేకించండి.

*,కొత్తగూడ జూన్ 26 ప్రభాత వార్త*

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసే విధానాలను తక్షణమే మానుకోవాలని టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో 14 డిమాండ్లతో రేపు అనగా ఈనెల 27న హైదరాబాదులో నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను యుపిఎస్ కొత్తగూడ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లెల సాంబయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయ దృక్పథాన్ని తుదముట్టించి మతమోఢ్యాన్ని పెంచడంలో భాగంగానే పాఠ్యాంశాల నుండి డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని, పిరియాడికల్ టేబుల్స్ ను తీసివేయడం వంటి చర్యలు వేగంగా జరుగుతున్నాయన్నారు.గ్రామీణ ప్రాంతాలలో నడుస్తున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను పట్టణాలకు తీసుకు పోవడం,ఒకే ప్రాంగణంలో కులాల వారీగా స్కూళ్ళను నిర్మించడం, అన్ని స్కూళ్లలో ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టకపోవడం, ఎస్ఎంసి స్థానంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను తీసుకురావడం వంటి ప్రభుత్వ చర్యలు ఉన్న సమస్యలను తీవ్రతరం చేస్తున్నాయి. కొత్త సమస్యలను సృష్టిస్తున్నాయి.ప్రాథమిక విద్య నుండి ఉన్నత స్థాయి కళాశాల వరకు ప్రభుత్వాలు తీసుకుంటున్న తిరుగమన విధానాలకు వ్యతిరేకంగా రేపు జరగబోయే ధర్నా కు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కొలుపునిచ్చారు .ఇంకా ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల టిపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీగల రమేష్, మేడ నరసింహారావు ఉపాధ్యాయులు రజిత ,జ్యోతి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టు ఐక్య వేదిక మండల కమిటీ ఎన్నిక

*గంగారం జూన్ 26ప్రభాతవార్త*

జర్నలిస్టు ఐక్య వేదిక గంగారం మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం మండల కేంద్రము లోని కోమట్లగూడెం లో దళిత జర్నలిస్టు ఐక్య వేదిక విస్తృతస్థాయి సమావేశం తీగల ప్రేమ్ సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ,దళిత జర్నలిస్టు ఐక్య వేదిక నూతన మండల అధ్యక్షులుగా దుర్గం మురళీ(అక్షరం).ఉపాధ్యక్షులుగా జనగాం ముత్తయ్య(ప్రజాజ్యోతి).ప్రధాన కార్యదర్శి గా మెంతిని సురేష్(జన సముద్రం).కోశాధికారిగా దుర్గం ప్రభాకర్(వుదయం).గౌరవ అధ్యక్షులుగా జాడి భరత్ కుమార్(ప్రజాతంత్ర).కార్యదర్శిగా గోగు రవి(సాక్షి ).ప్రచార కార్యదర్శిగా జాడి భార్గవ్ (ఉదయ అక్షరం)లను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దుర్గం మురళీ.మెంతిని సురేష్ లు మాట్లాడుతూ.దళిత జర్నలిస్టు హక్కుల కోసం ఉద్యమాలు చేస్తామని తెలిపారు.మా పై నమ్మకం తో మండల కమిటీ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకత్వానికి గంగారం మండల సహచర జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.




## రైతు భరోసా కింద రూ.16 కోట్లు

*గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త*

వానాకాలం సీజన్‌కు ప్రభుత్వం ద్వారా విడుదలైన రైతు భరోసా కింద ఇప్పటి వరకు మండలంలోని 13654 మంది రైతులకు రూ.16.12 కోట్లు వారివారి బ్యాంకు ఖాతాల్లో జమైనట్లు మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ తెలిపారు. మండలంలో మొత్తం 14190 మంది రైతులు రైతు భరోసా సాయానికి అర్హులుగా ఉన్నారని తెలిపారు. మిగిలిన వారికి కూడా రైతు భరోసా అందుతుందని తెలిపారు. తమ పెట్టుబడుల అవసరాల కొరకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయంతో మంచి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉత్తీర్ణులైన విద్యార్థులకు సన్మానం

*గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త*



మండలంలోని మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల నుండి గత విద్యాసంవత్సరంలో ఎస్ఎస్‌సిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ వారిని ఘనంగా సన్మానించారు. ఈమేరకు గురువారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎటిడిఓ ఆర్ భాస్కర్ మాట్లాడుతూ పాఠశాలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. భవిశ్యత్తులో కూడా తమ విద్యాభ్యాసాన్ని ఇదే విధంగా కొనసాగించి ఉన్నతస్థితికి ఎదగాలని కోరారు. 'షీల్డులు బహుకరించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సారంగపాణి, స్థానిక అడ్వకేట్ ఆనందకుమార్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు జి లాలు, శ్యామల, వెంకన్న, బి లాలు, పూల్‌సింగ్, శ్రీనివాస్, వెంకన్న, రవీందర్, వెంకటయ్య, రూప్లా, శ్రీరాములు, సాంబయ్య, హెచ్‌డబ్ల్యుఓలు వివేకానంద, శ్రీకాంత్, ఎఎన్‌ఎం సరిత పాల్గొన్నారు.

## గూడూరులో చత్రపతి సాహుమారాజ్ జయంతి

*గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త*



ప్రజాస్వామ్యవాది, సంఘ సంస్కర్త చత్రపతి సాహుమారాజ్ 151వ జయంతిని గురువారం గూడూరులో నిర్వహించారు. సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు సాహుమారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్యతో పాటు మోకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, గోర్ బంజార రాష్ట్ర అధ్యక్షుడు బానోతు మంగీలాల్, పి సురేందర్, వీరస్వామి, పాపారావు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*కేసముద్రం, జూన్ 26, ప్రభాతవార్త*

కేసముద్రంలో ఇటీవల మృతి చెందిన హమాలీ కార్మిక నాయకుడు ఆది యాకయ్య కుటుంబ సభ్యులను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయమందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రావుల మురళి, చిదిరాల వసంతరావు, కార్మిక సంఘాల నాయకులు శివారపు శ్రీధర్, మిట్టగడుపుల వెంకన్న, బండి రాజు, యాకయ్య పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్‌శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జనగామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ర్యాలీని డిసిపి రాజమహేంద్రనాయక్ ఏ.ఎస్.పి. పండరి నితిన్ చేతన్ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పాల్గొని పచ్చ జెండాఊపి





ప్రారంభించారు. విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా బస్టాండ్ చౌరస్తా లో మానవహారంగా ఏర్పడి(డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నెహ్రూ చౌక్ మీదుగా కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని డ్రగ్స్ ఫ్రీ సమాజం కోసం జాగృతి పోస్టర్ ని ఆవిష్కరించారు. విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ పై మత్తు పదార్థాలపట్ల విరక్తిని కలిగించేలా వీడియోలను ప్రదర్శించి అవగాహన పరిచారు. డ్రగ్స్ వ్యతిరేక సంతకాల ప్రచారం, డ్రగ్స్ కు నో జీవితానికి ఎస్ అనే నినాదం ప్రతీఒక్కరి హృదయాన్ని తాకింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... యువత డ్రగ్ రహిత సమాజం కొరకు ఉద్యమంలా పోరాడాలని, ప్రతి విద్యార్థి యుద్ధ సైనికుడుగా సమరం సాగించాలని పిలుపునిచ్చారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమాచారం అందించుటలో ప్రతి ఒక్కరు సహకారం అవసరమన్నారు. డ్రగ్స్ వినియోగిస్తున్న వారి వివరాలను తెల్ల కాగితంపై రాసి పోస్ట్ బాక్స్ లో వేయాలన్నారు. అలాగే ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ఇస్తామన్నారు.డ్రగ్ అలవాటుగా మారితే సమాజం భ్రష్టు పట్టిపోతుందని, యువత పెడద్రోవన పడుతుందని ప్రతీఒక్కరూ గ్రహించాలన్నారు.అందుచేత డ్రగ్స్ వినియోగ ప్రాంతాలైన బస్టాండ్ రైల్వే స్టేషన్స్ వంటి ప్రాంతాల్లో యువత నిఘాపెంచి అరికట్టేందుకు సహకరించాలన్నారు. అదేవిధంగా ట్రాఫికింగ్ దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నామని పిల్లలు, మహిళలు అక్రమ రవాణా కాకుండా అనుమానితుల వివరాలు తెలియజేస్తూ నిరంతరం అప్రమత్తతో ఉండాలన్నారు.డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణలో పోలీసు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పాఠశాలస్థాయి నుంచే డ్రగ్స్ పై అవగాహన పొందాలని తద్వారా డ్రగ్ రహిత సమాజాన్ని చూడగలుగుతామన్నారు. విద్యార్థుల అవగాహన కొరకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. కేజీబీవీ విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. మత్తు పదార్థాలను దరిచేరనీయమని, డ్రగ్స్ రహిత సమాజంకోసం ప్రతి ఒక్కరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ



దివ్యాంగులు వయోవృద్ధుల శాఖ అధికారిని ఫ్లోరెన్స్, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జునరావు, పోలీస్ శాఖ అధికారులు, సైకాలజిస్టులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో స్పెషల్ అట్రాక్షన్‌గా బతుకమ్మకుంట

**- బతుకమ్మకుంట అభివృద్ధి పనులు వేగవంతంచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, జూన్ 26 (ప్రభాతవార్త) :



జనగామ పట్టణంకి బతుకమ్మకుంట స్పెషల్ అట్రాక్షన్‌గా కనపడేలా అభివృద్ధి పనులు జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ.కోటి 50లక్షలతో బతుకమ్మకుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈమేరకు బతుకమ్మ కుంటను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేయాలనీ, సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, గజిబోలు, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్నపార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులను వేగవంతం చేసి, నెలరోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు చెరువు పూడికతీత పనులు, వాకింగ్ ఏరియా, లైటింగ్, ఫెన్సింగ్, ఒక వాటర్ ట్యాంక్ పనులు అయిపోయాయని మిగతాపనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. అకాలవర్షాల వల్ల చెరువు పూడికతీత పనులు ఆలస్యంకావడం వల్ల సివిల్‌వర్క్స్ చేసేందుకు వీలు కాలేదని, ఇప్పుడు వర్షాలు తగ్గడంతో పూడికతీత పనులు పూర్తయ్యాయని, దీంతో సివిల్‌వర్క్స్ వేగవంతం కావాలన్నారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి పట్టణ వాసులకు బతుకమ్మ కుంటని వాడుకలోకి తీసుక రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈ రాజ్‌కుమార్, మహిపాల్ పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలి

**-తెలంగాణ ఎన్‌హెచ్‌ఎం ఎంప్లాయిస్ జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కరుణాకర్**

మహబూబాబాద్ బ్యూరో, జూన్26 (ప్రభాతవార్త):



నేషనల్ హెల్త్ మిషన్ కింద చాలీచాలనీ జీతాలతో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని తెలంగాణ ఎన్‌హెచ్‌ఎం ఎంప్లాయిస్ జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు, వల్లెదవా ఖానా వైద్యాధికారి డాక్టర్ కరుణాకర్ గురువారం ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. గత 15నుంచి 20సంవత్సరాల నుండి నేషనల్ హెల్త్ మిషన్ కింద పనిచేస్తున్నా కనీసం 5శాతం ఇంక్రిమెంటు కూడ లేకుండా, పదోన్నతి కల్పించకుండా, కనీసం సమయానికి జీతాలు అందక కుటుంబాలు దుర్భర పరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగభద్రత, క్యాజువల్ లీవ్స్, ఇంక్రిమెంటు కల్పించాలని డిమాండ్ చేశారు. జీతాల మీద ఆధారపడి పనిచేస్తున్నా రెండు నెలలుగా జీతాలు అందక లోన్స్ ఈఎంఐ సిబిల్‌స్కోర్ పడిపోయి భవిష్యత్‌లో లోన్ రాని పరిస్థితులే కాక తమపిల్లల చదువుల ప్రవేశం కోసం డబ్బులు చెల్లించలేని పరిస్థితులు దాపురించడం చాలాబాధాకరమన్నారు. ఇప్పటికైనా జీతాలు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ చేసి ఆదుకోవాలని లేనియెడల వచ్చే నెల నుండి నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

## విద్యార్థులు మత్తుపదార్థాలపై అవగాహన కలిగి ఉండాలి

**- విద్యార్థులకు డ్రగ్‌ఫ్రీ ఇండియా స్కీమ్‌పై అవగాహన**

జనగామ టౌన్, జూన్ 26 (ప్రభాతవార్త) : విద్యార్థులు మత్తుపదార్థాలపట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ సూచించారు. గురువారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ నల్సా యొక్క డిఏడబ్ల్యూఎన్ (డౌన్) డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీమ్-2025పై జనగామ జిల్లాలోని శామీర్‌పేట గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఎలా



తయారవుతాయి, అవి మనుషులపై ఎలాప్రభావం చూపుతాయి, వాటికి యువత ఎలా బానిసలు అవుతారు, మాదకద్రవ్యాలు అమ్మేవారు చిన్నపిల్లలను ఎలా టార్గెట్ చేస్తున్నారు, వారిని ఏ విధంగా బానిసలను చేస్తున్నారు అనే విషయాలపై విపులంగా విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఏ విధమైన తినే వస్తువులను తీసుకోరాదని, ఎవరిని నమ్మవద్దు అన్నారు. మాదకద్రవ్యాలు చాక్లెట్స్ రూపంలో గానీ, స్టిక్కర్స్ రూపంలో గానీ ఏరూపంలోనైనా ఉండవచ్చునని, జాగ్రత్తగా ఉండాలన్నారు. సెల్‌ఫోన్లను వాడవద్దన్నారు. ఇంటర్నెట్ వాడకం ఈవయసులో వాడరాదన్నారు. అపరిచితుల బండ్లపై లిఫ్ట్ ఇస్తాను అంటే వెళ్ళవద్దని, ఈవిషయంలో బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. చెప్పిన మాటలు విని వారితో వెళ్ళవద్దని, కిడ్నాప్‌అయ్యే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా ఇక్కడ చెప్పిన విషయాలు ప్రతీ ఒక్కటికూడా మీ స్నేహితులకు బయట అందరికి మీరుకూడా తెలియచేయాలని, అలా తెలియచేయడం వల్ల మాదకద్రవ్యాల వినియోగం తగ్గుతుందన్నారు. డ్రగ్స్ కొనేవారు లేకపోతే అమ్మేవారు ఉండరని, అప్పుడే డ్రగ్స్ వాడకంలేని దేశం అవుతుందన్నారు. సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తోపాటు పాఠశాల హెచ్‌ఎం నీరజ, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు భీమయ్య, పీఎల్‌వి శేఖర్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం!

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 (ప్రభాతవార్త) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను బీఏ, బీకాం, బీఎస్సీ, కోర్సులలో ప్రవేశ విధానం గురువారం నుండి ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. దోస్త్ ద్వారా మొదటి, రెండవ దఫా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 30వ తారీకు



వరకు అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ మేరకు ప్రవేశపత్రాన్ని విద్యార్థుల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయక రిజిస్టర్ శ్రీలత, అడ్మిషన్ ప్రక్రియ నిర్వాహకులు వివేక్ తదితరులు పాల్గొన్నారు.